APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | శనివారం | 22-03-2025 | సంపుటి : 15 | సంచిక : 238 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి



లండన్‌లో ఎన్నారైలతో చిరు భేటీ 2వ



బొగ్గు ఉత్పత్తిలో గణనీయమైన ప్రగతి 2వ

## జడ్జింట్లో నోట్ల కట్టలు!

- అగ్నిప్రమాదం జరగడంతో గుట్టురట్టు
- ఢిల్లీ హైకోర్టు జడ్జి నివాసంలో గుర్తింపు
- ఐటి శాఖకు సమాచారమిచ్చి డబ్బు సీజ్
- ఆలస్యంగా వెలుగుచూసిన ఘటన
- విచారణ చేపడుతున్న కొలీజియం



న్యూఢిల్లీ- నీలగిరివార్త : ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి యశ్వంత్ వర్మ అధికార నివాసంలో నోట్లకట్టలు వెలుగు చూడడం కలకలం రేపుతోంది. ఈ క్రమంలో ఆయనను బదిలీ చేయడంతోపాటు అంతర్గత విచారణకు కొలీజియం నిర్ణయించింది. అగ్ని ప్రమాదం సమయంలో వెలుగు చూసినట్లుగా పేర్కొంటున్న భారీ నోట్ల కట్టల ఘటనపై సుప్రీం కోర్టు కొలీజియం శుక్రవారం ప్రాథమిక దర్యాప్తు ప్రారంభించింది. జస్టిస్ వర్మ నివాసంలో భారీ అగ్ని ప్రమాదం దరిమిలా భారీగా నగదు కట్టలు బహిర్గత కావడం గురించి ప్రభుత్వ అధికారులు కొందరు సమాచారం అందజేసిన తరువాత సర్వోన్నత న్యాయస్థానం కార్యోన్ముఖం అయినట్లు తెలుస్తోంది. జస్టిస్ వర్మను బదలీ చేయడమే కాకుండా ఆయనపై కఠిన చర్య తీసుకోవాలని కొలీజియంలోని సీనియర్ సభ్యులు కొందరు కోరినట్లు తెలుస్తోంది. ఆయన రాజీనామాను కోరాలని, అందుకు నిరాకరిస్తే

మిగతా 2వ పేజీలో...

## కాంగ్రెస్, బీజేపీకి ఓట్లే ముఖ్యం

- ఆ పార్టీలకు ప్రజల ప్రయోజనాలు పట్టవు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజం



హైదరాబాద్- నీలగిరివార్త : బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు వారి స్వప్రయోజనాలే ముఖ్యమని.. ఎన్నడూ రాష్ట్ర ప్రజల ప్రయోజాల గురించి పట్టించుకున్న పాపానపోలేదని మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. ఒకవేళ తెలంగాణ ప్రజల గురించి ఆలోచిస్తే ఈపాటికే ఇంకా ఎంతో అభివృద్ధి సాధించేవారని అన్నారు. కాంగ్రెస్, బీజేపీలకు ఎప్పటికీ ఓట్లు, సీట్లే ముఖ్యమని ఆ రెండు పార్టీలకు తెలంగాణ ప్రయోజనాలు, అభివృద్ధి, ఆకాంక్షలు పట్టవని విమర్శించారు. ఆ పార్టీల ప్రజాప్రతినిధులు కొత్త పరిశ్రమలు కావాలని అడగరని, ఉన్న పరిశ్రమలను ఉంచాలని కోరరని ఆగ్రహం వ్యక్తం చేశారు. కూల్చే పనిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉండగా, తూకానికి అమ్మే పనిలో కేంద్రంలోని బీజేపీ సర్కార్ ఉన్నాయని మండిపడ్డారు. బయ్యారంలో ఉక్కు పరిశ్రమ పెట్టరని,

మిగతా 2వ పేజీలో...

## రోడ్లపై హరీష్ రావు గొప్పలు

- బిఆర్ఎస్ హయాంలో గ్రామాలకు పెద్ద ఎత్తున రోడ్లు
- వికారాబాద్‌లో రోడ్లు లేక పిల్లను ఇవ్వడం లేదన్న స్పీకర్
- దిమ్మతిరిగి షాక్‌కు గురైన హరీష్ రావు
- గజ్వేల్, సిద్దిపేట, సిరిసిల్లకే రోడ్లు వేశారన్న కోమటిరెడ్డి



హైదరాబాద్- నీలగిరివార్త : వికారాబాద్ జిల్లాలో రోడ్లు లేక, గ్రామాల్లో పిల్లలు ఇవ్వలేని దస్థితి ఉందని స్పీకర్ ప్రసాదరావు ముక్తసరిగా చేసిన వ్యాఖ్య..బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రోడ్ల గురించి మాట్లాడిన హరీష్ రావుకు షాక్ తగిలినట్లు అయ్యింది. బడ్జెట్ చర్చలో హరీష్ రావు మాట్లాడుతూ..బిఆర్ఎస్ హయాంలో ప్రతి గ్రామానికి, మండలానికి రోడ్డుల వేశామని అన్నారు. తమ ప్రభుత్వం గ్రామీణ రోడ్లకు అధికంగా ఖర్చుచేసిందని అన్నారు. దీనికి మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ధీటుగా జవాబిచ్చారు. గజ్వేల్, సిరిసిల్ల, సిద్దపేట తప్ప రాష్ట్రంలో ఎక్కడా రోడ్లు వేయలేదన్నారు. కాంగ్రెస్ హయాంలో వేసినవే తప్ప పదేళ్లలో ఎక్కడా లేవన్నారు. అలాగే ఈ మూడు నియోజకవర్గాల కోసం అన్ని నిధులను వాడారని దుయ్యబట్టారు. ఇదే సందర్భంలో స్పీకర్ ప్రసాదరావు జోక్యం చేసుకుని..

మిగతా 2వ పేజీలో...







# చెన్నైలో కలవబోతున్న రేవంత్, కేటీఆర్

- డీలిమిటేషన్ జేఏసీ భేటీకి హాజరుకానున్న నేతలు
- తెలంగాణ రాజకీయాల్లో బద్ధ శత్రువులుగా గుర్తింపు
- ఇద్దరి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనేలా రాజకీయ వైరుధ్యం
- భిన్న ధృవాలుగా ఉన్న ఈ ఇద్దరు ఒకే అంశంలో ఒకే వాయిస్
- తమిళనాడు సీఎం స్టాలిన్ చెన్నైలో సమావేశానికి ఇద్దరికీ ఆహ్వానం

బ్యూరోఛీఫ్ - నీలగిరివార్త : తెలంగాణ రాజకీయాల్లో ఆ ఇద్దరు బద్ధ శత్రువులు. విమర్శలు, ఆరోపణలు నిందలు, కేసులు ఇలా ఇద్దరి మధ్య ప్రతిరోజు ఏదో ఒక వాదన. ఇద్దరి మధ్య పచ్చ గడ్డి వేస్తే భగ్గుమనే అంత రాజకీయ వైరుధ్యం. తెలుగు రాష్ట్రాల్లో అందరికీ తెలిసిన ఆ ఇద్దరే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. కానీ ఆసక్తికరంగా ఈ ఇద్దరు నేతలు ఒకే వేదికను పంచుకోబోతున్నారు. అది కూడా ఒకే అంశానికి మద్దతు ఇస్తూ రాజకీయంగా భిన్న ధృవాలుగా ఉన్న రేవంత్, కేటీఆర్ ఒక అంశంలో ఒకే వాయిస్ వినిపించబోతున్నారు. ఈ సమావేశానికి చెన్నై వేదిక కాబోతోంది. డీ లిమిటేషన్ తో దక్షిణాదికి నష్టం కల్గుతుందనే టాక్ వస్తోంది. ఈ విషయంలో బీజేపీతో పోరాటం చేస్తున్న తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ చెన్నైలో కీలక సమావేశం నిర్వహిస్తున్నారు. ఈ భేటీకి బీజేపీ వ్యతిరేక పార్టీలను ఆహ్వానించారు. స్టాలిన్ సమావేశానికి సీఎం రేవంత్ రెడ్డి హాజరుకానున్నారు. బీఆర్ఎస్ నుంచి కేటీఆర్ వెళుతున్నారు. ఇద్దరు నేతలు ఒకే వేదిక పంచుకోనుండటం తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తిగా మారింది. శనివారం జరగబోయే సౌత్ ఇండియా జేఏసీ సమావేశానికి సీఎం రేవంత్ రెడ్డి, కేటీఆర్ ఇద్దరు హాజరవుతారు. పార్లమెంట్ నియోజకవర్గల పునర్విభజనలో దక్షిణ భారత రాష్ట్రాలకు జరగనున్న అన్యాయంపై తమిళనాడు సీఎం

మిగతా 2వ పేజీలో...

### నేడు చెన్నైలో జేఏసీ భేటీ

- డీలిమిటేషన్‌కు వ్యతిరేకంగా కార్యాచరణపై చర్చ
- సమావేశానికి సంబంధించి స్టాలిన్ వీడియో విడుదల



చెన్నై- నీలగిరివార్త : లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనపై కేంద్రంలోని భాజపాకు, పలు రాష్ట్రాల ప్రభుత్వాలకు మధ్య వివాదం కొనసాగుతున్న వేళ తమిళనాడు సీఎం స్టాలిన్ అధ్యక్షతన శనివారం చెన్నైలో అఖిలపక్ష నేతల భేటీని ఏర్పాటు చేశారు. దీనిపై చర్చించేందుకు పలు రాష్ట్రాల

మిగతా 2వ పేజీలో...

## రాజకీయ లబ్ధికోసమే హిందీ వివాదం

- హిందీ ఏ భాషకూ వ్యతిరేకం కాదు
- తమిళంలో మెడికల్, ఇంజనీరింగ్ విద్య మా లక్ష్యం
- కాశ్మీర్‌లో పరిస్థితులు దారికొస్తున్నాయి
- ఉగ్రవాద నిర్మూలనలో రాజీపడే ప్రసక్తి లేదు
- రాజ్యసభలో హోంమంత్రి అమిత్ షా వెల్లడి



న్యూఢిల్లీ- నీలగిరివార్త : రాజకీయంగా లబ్ధి పొందేందుకు, అవినీతిని దాచి పెట్టేందుకే కొన్ని పార్టీలు భాష అంశాన్ని వివాదం చేస్తున్నాయని కేంద్ర హోంమంత్రి అమిత్ షా దుయ్యబట్టారు. భాష పేరిట ఇప్పటికే దేశంలో చాలా వరకు విభజన వచ్చిందని, ఇకపై ఎంతమాత్రం జరగబోదని రాజ్యసభలో వ్యాఖ్యానించారు. దక్షిణాది భాషలకు కేంద్ర ప్రభుత్వం వ్యతిరేకమని కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని అమిత్ షా మండిపడ్డారు. అలాగైతే తాను గుజరాత్ నుంచి, నిర్మలా సీతారామన్ తమిళనాడు నుంచి ప్రభుత్వంలో మంత్రులుగా ఎలా వ్యవహరిస్తున్నామని ప్రశ్నించారు. ఇంజినీరింగ్, మెడికల్ విద్యను తమిళంలో అందించా లని తమిళనాడు ప్రభుత్వానికి గత రెండేళ్లుగా కోరుతున్నా. దానివల్ల మీ ఆర్థిక ప్రయోజనాలు నెరవేరవని భయపడుతున్నారని డిఎంకెకు చురకలంటించారు. మేం అధికారంలోకి వస్తే మెడికల్, ఇంజినీరింగ్ విద్యను తమిళ భాషలోనే అందిస్తామని అమిత్‌షా అన్నారు. తమిళనాడు అసెంబ్లీకి వచ్చే ఏడాది ఎన్నికలు జరగను న్నాయి. హిందీ ఏ భాషకూ పోటీ కాదని, అన్ని భాషల కూ సోదర భాష అని పేర్కొనారు. ఈ మేరకు రాజ్య సభలో ఆయన వివిధ అంశాలపై సుదీర్ఘంగా మాట్లా డారు. తమిళనాడులోని డీఎంకే ప్రభుత్వానికి, కేంద్ర ప్రభుత్వానికి మధ్య జాతీయ విద్యా విధానం, త్రిభాష అంశంపై వివాదం నెలకొన్న వేళ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. కొన్ని పార్టీలు తమ సొంత రాజకీయ ప్రయోజ నాల కోసం భాష అంశాన్ని వివాదం చేస్తున్నాయి. వారి అవినీతిని దాచుకునే ప్రయత్నిస్తు న్నాయి. దేశంలోని

మిగతా 2వ పేజీలో...

## అబద్ధాలతో రేవంత్ పాలన

- ఉచితంగా ఎల్ఆర్ఎస్ చేస్తామని మాటతప్పిన రేవంత్
- రైతు రుణమాఫీలోనూ మోసాలు
- అందరికీ అందని రైతు భరోసా సాయం
- శాసన సభలో మాజీమంత్రి హరీశ్‌రావు

హైదరాబాద్- నీలగిరివార్త : రేవంత్‌రెడ్డి సర్కార్ చెప్పేవన్నీ అబద్ధాలేనని, వారు ఒకటి చెప్తే ఇంకోటి చేస్తారని.. రాష్ట్రంలో గందరగోళ పరిస్థితి ఉందని మాజీమంత్రి హరీశ్‌రావు విమర్శించారు. ఎన్నికల ముందు మార్పు పేరుతో వాగ్దానాలు ఇచ్చారని, ఎన్నికల తర్వాత ఆ వాగ్దానాలను ఏమార్చరని అన్నారు. ఎన్నికల ముందు ఉచితంగా ఎల్ఆర్ఎస్ చేస్తామన్నారని, ఇప్పుడేమో ఎల్ఆర్ఎస్ కోసం ప్రజల నుంచి ముక్కుపిండి డబ్బులు వసూలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో రుణమాఫీకి రూ.31 వేల కోట్లు సమీకరించుకున్నట్లు చెప్పారని, రూ.20 వేల కోట్లు మాత్రమే మాఫీ చేసినట్లు ఒప్పుకున్నారని వెల్లడించారు. శాసన సభలో బడ్జెట్‌పై చర్చను హరీశ్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గత ఏడాది బడ్జెట్ రూ.2 లక్షల 91 వేల 159 కోట్లు అని గొప్పగా చెప్పుకున్నారు. ఇవి అవాస్తవిక

మిగతా 2వ పేజీలో...



### సిఎంతో బిఆర్ఎస్ ఎమ్మెల్యేల భేటీ

- అభివృద్ధి పను గురించి మాట్లాడమన్న హరీష్ రావు
- మెడికల్ సీట్లు పెంచాలని కోరిన ఎమ్మెల్యే మల్లారెడ్డి

హైదరాబాద్- నీలగిరివార్త : తెలంగాణ అసెంబ్లీలోని సీఎం ఛాంబర్ లో రేవంత్ రెడ్డిని బీఆర్ఎస్ నేతలు హరీష్ రావు, పద్మారావు కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రితో అరగంటకు పైగా ఇద్దరు భేటీ అయ్యారు. ఇక, సమావేశం తర్వాత

మిగతా 2వ పేజీలో...



## మైక్రో ఇరిగేషన్‌కు నిధులు ఇవ్వండి

- ఆర్ఐడీఫ్ కింద తక్కువ వడ్డీకి రుణాలు
- నాబార్డ్ ఛైర్మన్‌ను కోరిన సీఎం రేవంత్

హైదరాబాద్- నీలగిరివార్త : మైక్రో ఇరిగేషన్‌కు నిధులు ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాబార్డ్ ఛైర్మన్‌ను కోరారు. కో-ఆపరేటివ్ సొసైటీలను బలోపేతం చేయాలని, కొత్తగా మరిన్ని కో-ఆపరేటివ్ సొసైటీలను ఏర్పాటు చేయాలని నాబార్డు ఛైర్మన్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో శుక్రవారం నాబార్డ్ ఛైర్మన్ షాజీ కేవీ భేటీ అయ్యారు. ఆర్ఐడీఫ్ కింద తక్కువ వడ్డీకి రుణాలు అందించాలని నాబార్డు ఛైర్మన్‌ను సీఎం రేవంత్ రెడ్డి కోరారు. స్వయంసహాయక సంఘాల మహిళా గ్రూపులకు ప్రత్యేక పథకాన్ని రూపొందించాలని సీఎం కోరారు. ఐకేపీ, గోడౌన్స్, రైస్ మిల్లులను నాబార్డుకు అనుసంధానం చేసి రాష్ట్రంలో మిల్లింగ్ కెపాసిటీ పెంచేందుకు సహకరించాలని ముఖ్యమంత్రి అడిగారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మంజూరైన నాబార్డు స్కీమ్స్ నిధులు మార్చ్ 31వ తేదీలోగా ఉపయోగించుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. నాబార్డు పరిధిలోని స్కీములన్నింటినీ వచ్చే

మిగతా 2వ పేజీలో...

## అప్పులు ఘనం.. అభివృద్ధి శూన్యం

### మండలి వద్ద ప్లకార్డులతో బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు నిరసన




హైదరాబాద్- నీలగిరివార్త : 15 నెలల్లోనే లక్షా 50వేల కోట్లు అప్పు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలు, రాష్ట్రానికి ఏం మేలు చేసిందో చెప్పాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ప్రశ్నించారు. అప్పులపై నాటి బీఆర్ఎస్ పార్టీని విమర్శించి ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ చేస్తున్నదేమిటో అని ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు శాసనమండలి ఆవరణలో వినూత్న నిరసన తెలిపారు. అప్పులు ఘనం.. అభివృద్ధి శూన్యం అంటూ ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. అప్పులు ఆకాశంలో, అభివృద్ధి పాతాళంలో అంటూ పెద్దపెట్టున నినాదాలు చేశారు. రూ. లక్ష 58 వేల కోట్ల అప్పు చేసి ఎంతమంది మహిళలకు రూ.2500 ఇచ్చారని ప్రశ్నించారు. రూ.లక్ష 58 వేల కోట్ల అప్పు చేసి ఎంతమంది వృద్ధులకు రూ.4 వేల పెన్షన్ ఇచ్చారన్నారు. ఎంత మంది ఆడపిల్లలకు స్కూటీలు ఇచ్చారని, తులం బంగారం ఎంతమందికి ఇచ్చారని నినదించారు. 15 నెలల్లో రూ.1.58 లక్షల కోట్లు అప్పుచేసినా అభిమాత్రం సున్నా అని విమర్శించారు. అనంతరం మండలిలో ప్రతిపక్షనేత మధుసూదనాచారి మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ.. శాసనమండలిలో ప్రశ్నోత్తరాలు రద్దు చేయడం ఖండిస్తు న్నామన్నారు. సభలో ప్రజల సమస్యలు చర్చించడం లేదని, కేవలం బిల్లులు ప్రవేశపెట్టడం పాస్ చేయించుకోవడమే జరుగుతున్నదని మండిపడ్డారు. ప్రశ్నోత్తరాల వల్ల

మిగతా 2వ పేజీలో...

## పరీక్ష ఒకటి.. ప్రశ్నపత్రం మరొకటి

- మంచిర్యాలలో మారిన పరీక్ష పేపర్
- పదో తరగతి విద్యార్థులు షాక్..
- రెండుగంటల సమయం వృథా
- విచారణకు ఆదేశించిన కలెక్టర్



హైదరాబాద్- నీలగిరివార్త : పదోతరగతి పరీక్షలు ప్రారంభమైన తొలిరోజే అధికారుల నిర్లక్ష్యం బయటపడింది. ఎగ్జామ్‌సెంటర్ పరీక్ష రాయటానికి కూర్చున్న విద్యార్థులకు ఒక ప్రశ్నాపత్రానికి బదులు మరో ప్రశ్నాపత్రాన్ని ఇవ్వడంతో విద్యార్థులు షాక్‌కు గురయ్యారు. మంచిర్యాల జిల్లాలో ఈ ఘటన చోటు చేసుకుంది. జిల్లా కేంద్రంలోని జెడ్పీ బాయ్స్ హైస్కూల్ పరీక్ష కేంద్రంలో దాదాపు రెండు గంటలు ఆలస్యంగా పరీక్షలు మొదలయ్యాయి. ఉదయం విద్యార్థులంతా పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. పరీక్ష హాల్లో తమకు కేటాయించిన సీట్లలో కూర్చున్నారు. పరీక్షలు రాసేందుకు సిద్ధమయ్యారు. ఇన్విజిలేటర్లు ప్రశ్నాపత్రాన్ని విద్యార్థులకు ఇచ్చారు. అయితే ఆ ప్రశ్నాపత్రాన్ని చూసి విద్యార్థులంతా అవాక్కయ్యారు. ఏంటిది అంటూ ఒకింత భయాందోళనకు గురయ్యారు. ఒక ప్రశ్నాపత్రానికి బదులుగా మరో పేపర్‌ను అధికారులు పంపిణీ చేశారు. విద్యార్థులు దాన్ని గుర్తించి చెప్పడంతో అధికారులు హైరానా పడ్డారు. హడావుడిగా మరో పేపర్ తెప్పించడంతో దాదాపు రెండు గంటలు ఆలస్యంగా విద్యార్థులు పరీక్ష రాశారు. అయితే

మిగతా 2వ పేజీలో...




### తెలంగాణలో ఆన్‌లైన్ గేమింగ్‌పై బ్యాన్

- సైబర్ సెక్యూరిటీ అడిషనల్ ఎస్పీ వెల్లడి

లోపలి పేజీల్లో..

### కొడుకును కట్టేసి.. ఉరిపోసి!


- పేగుబంధానికి తల్లి మరణశాసనం
- మద్యానికి బానిసైన కొడుకుతో భరించలేక
- భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సంఘటన



లోపలి పేజీల్లో..

# తెలంగాణలో ఆన్‌లైన్ గేమింగ్‌పై బ్యాన్

**సైబర్ సెక్యూరిటీ అడిషనల్ ఎస్పీ వెల్లడి**



**హైదరాబాద్- నీలగిరివార్త :** తెలంగాణలో ఆన్‌లైన్ గేమింగ్‌ను బ్యాన్ చేశారు. బెట్టింగ్ యాప్స్ కారణంగా ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్యపై సరైన క్లారిటీ లేదని సైబర్ సెక్యూరిటీ బ్యూరో అడిషనల్ ఎస్పీ ప్రసాద్ అన్నారు. 2017 గేమింగ్ యాక్ట్ ప్రకారం తెలంగాణాలో ఆన్‌లైన్ గేమింగ్ బ్యాన్ అయింది.. మొత్తం 108 ఇల్లీగల్ యూఆర్ఎస్‌లను బ్లాక్ చేశాం.. చైనీస్ యూఆర్ఎల్‌లను ఫాలో కాకుండా అనేక ఇల్లీగల్ పంపుతున్నారు.. ప్రజలకు తమ మొబైల్స్ ద్వారా వచ్చే పాప్ అప్స్ పైనా సైబర్ క్రైమ్ కు ఫిర్యాదు చేస్తే వాటిని బ్లాక్ చేస్తామన్నారు. వేరు వేరు ప్రాంతల నుంచి ఫేక్ జీపీఎస్ ద్వారా జీయో ఫెన్సింగ్ యాక్సెస్ జరుగుతుంది.. స్కిల్ గేమింగ్ అని చెప్పే మాటలు అబద్ధం.. గేమింగ్ ద్వారా నష్టపోయిన ఒక్క గెమింగ్ కంపెనీ లేదని పేర్కొన్నారు. అయితే, గేమింగ్ కంపెనీ ఏర్పాటు- చేసిన సాఫ్ట్ వేర్ వారు పన్నిన పన్నాగం మాత్రమే.. స్కిల్ గేమ్స్, ఆన్‌లైన్ గేమ్స్ కు దూరంగా ఉండాలి అని సైబర్ సెక్యూరిటీ బ్యూరో అడిషనల్ ఎస్పీ ప్రసాద్ సూచించారు. స్కిల్ గేమ్, నాన్ స్కిల్ గేమ్స్ తో సంబంధం లేదు.. ప్రతి గేమ్ వలన నష్టాలు ఉన్నాయి.. స్కిల్ గేమ్స్, నాన్ స్కిల్ గేమ్స్ పైనా లీగల్ అభిప్రాయాలు తీసుకుని ముందుకు వెళ్తామని చెప్పుకొచ్చారు. భారత చట్టాల ప్రకారం ఇన్‌ఫ్లుయెన్సర్లపై కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు.

# చెన్నైలో కలవబోతున్న రేవంత్, కేటీఆర్

మొదటిపేజీ తరువాయి..

స్టాలిన్ ఒక జేఏసీ ఏర్పాటు చేశారు. అందులో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, మాజీ మంత్రి కేటీఆర్ ను కూడా ఆహ్వానించారు. ఈ ఇద్దరు నేతలు శుక్రవారం సాయంత్రం బయలుదేరి చెన్నై చేరుకుంటారు. అక్కడ జరిగే సౌత్ ఇండియా జేఏసీ సమావేశంలో ఒకే వేదికపై ఇద్దరు కూర్చుంటారు. అదే వేదికపై షేక్ హేండ్ ఇచ్చుకునే అవకాశం కూడా ఉంది. నియోజకవర్గాల పునర్విభజనలో దక్షిణాది రాష్ట్రాలకు జరిగే అన్యాయంపై కేటీఆర్, రేవంత్ రెడ్డి గళం విప్పనున్నారు. ఒకే అంశానికి మద్దతిస్తూ ఈ ఇద్దరు నేతలు మాట్లాడుతున్న ఒక వేదిక ఇప్పటి వరకు ఇదే మొదటిది. ఇప్పటికే రాజకీయ వర్గాల్లో దీనిపై ఆసక్తి నెలకొంది. సౌత్ ఇండియా జేఏసీ స్టేజ్పై చెన్నైలో ఇద్దరు పలకరించుకుంటారా? షేక్ హేండు ఇచ్చుకుంటారా? ఇద్దరు ప్రసంగాల్లో ఒకరి పేరు ఒకరు తీసుకుంటారా? ఇలా చాలా రకాలుగా చర్చలు జరుగుతున్నాయి. ఇప్పటివరకు వరకు కూడా ఇద్దరి మధ్య ఉప్పు నిప్పుల మాటల యుద్ధం జరుగుతోంది. వ్యక్తిగతంగా కూడా తీవ్ర విమర్శలు చేసుకుంటున్నారు. పరిధి దాటి ఆరోపణలు కుటుంబాలపై కూడా బురద జల్లడాలు. ఇలాంటి సమయంలో ఈ ఇద్దరు రాజకీయ శత్రువులు ఒకే వేదికపై షేక్ హేండు ఇచ్చుకుంటే నవ్వుతూ పలకరించుకుంటే ఆత్మీయంగా మాట్లాడుకుంటే ఎలా ఉంటుందనేది చాలా ఇంట్రెస్టింగ్‌గా మారింది.

# సిఎంతో బిఆర్ఎస్ ఎమ్మెల్యేల భేటీ

మొదటిపేజీ తరువాయి..

మాజీ మంత్రి హరీష్ రావు, పద్మారావు మీడియాతో చిట్ చాట్ చేశారు. సికింద్రాబాద్ నియోజకవర్గంలో ఉన్న సమస్య కోసం సీఎం దగ్గరకు వెళ్ళాం.. మేము వెళ్లేసరికి సీఎం రూమ్ నిండా మంది ఉన్నారు.. 15 నిమిషాల పాటు రేవంత్ రెడ్డితో ఏమి మాట్లాడలేదు.. ఆ తర్వాత పద్మారావు నియో జకవర్గంలో కేసీఆర్ మంజూరు చేసిన హై స్కూల్, కాలేజీ పనులను వెంటనే ప్రారంభించాలి కోరాం.. సీఎం వెంటనే వేం నరేందర్ రెడ్డికి ఓ పేపర్ ఇచ్చి చేయమని చెప్పారు.. పద్మారావు రమ్మన్నాడు అని నేను కూడా వెళ్ళాను అని హరీష్ రావు చెప్పుకొచ్చారు. ఇక, డీ లిమిటేషన్ పై కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీలో పెట్టిన మీటింగ్ ను బహిష్కరించామని హరీష్ రావు తెలిపారు. చెన్నైలో జరిగే మీటింగ్ కాంగ్రెస్ ఆర్గనైజ్ చేయట్లేదు అని వెల్లడించారు. డీఎంకే పార్టీ వాళ్ళు పిలిచారు అని మేము వెళ్తున్నాం.. డీఎంకే మాకు ఫ్రెండ్లీ పార్టీ అని పేర్కొన్నారు. అయితే, కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతిపై పీసీ ఘోష్ కమిటీ నివేదిక గురించి నాకు తెలియదు.. అది ఎప్పుడు వస్తుందో కూడా నాకు గుర్తు లేదని తేల్చి చెప్పారు. అలాగే, వీరితో పాటు మాజీ మంత్రి మల్లారెడ్డి ఫ్యామిలీ సైతం సీఎం రేవంత్‌రెడ్డిని కలిశారు. మెడికల్ కాలేజీ సీట్ల పెంపు కోసం ముఖ్యమంత్రిని కలిసినట్లు తెలిపారు.

# అప్పులు ఘనం.. అభివృద్ధి శూన్యం

మొదటిపేజీ తరువాయి..

ప్రజల సమస్యలు సభ దృష్టికి వచ్చేవన్నారు. ప్రజల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని విమర్శించారు. తూతూ మంత్రంగా సభను నడిపిస్తున్నరని, పనిగంటలు తగ్గించారన్నారు. సభలో చర్చించే అవకాశం లేకున్నా ప్రజా క్షేత్రంలో పోరాడుతామని స్పష్టం చేశారు. 15 నెలలుగా అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రూ.లక్ష 58 వేల కోట్ల అప్పు చేశామని చెబుతున్నారని, 9 ఏండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పు కేవలం 4 లక్షల 17 వేల కోట్లు అని ఎమ్మెల్సీ కవిత అన్నారు. రేవంత్ రెడ్డి 15 నెలల్లోనే లక్ష 58 వేల కోట్ల అప్పు చేశారని, పదే పదే ప్రజల్లో కేసీఆర్‌ను బద్నాం చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఇది సభను, ప్రజలను తప్పు పట్టించడమేనని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన ప్రతి అప్పుకు కరెక్ట్ లెక్కలు ఉన్నాయని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అప్పులు, ఖర్చులపై శ్వేతపత్రం ఇవ్వాలని డిమాండ్ చేశారు. బడ్జెట్‌పై ఈ రోజు ప్రభుత్వం చేసిన అప్పులను ఎండగడుతామన్నారు.

# జాతీయ గీతాన్ని అవమానపర్చిన నితీష్

**క్షమాపణలు చెప్పాలని తేజస్వీ డిమాండ్**

**పాట్నా- నీలగిరివార్త :** బీహార్ సీఎం నితీశ్ కుమార్ జాతీయ గీతాన్ని అగౌరపర్చారు. జాతీయ గీతం ఆలపిస్తున్న సమయంలో పక్కనున్న వారితో మాట్లాడేందుకు ఆయన ప్రయత్నించారు. అలాగే సైగలు చేశారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఈ నేపథ్యంలో సీఎం నితీశ్ కుమార్ తీరుపై ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ మండిపడ్డారు. జాతీయ గీతాన్ని ఆయన అగౌరపర్చడంపై క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. 'బీహార్ సీఎం నితీశ్ కుమార్ నిన్న జాతీయ గీతాన్ని అగౌరవపరిచారు. 'బీహారీ'గా నేను సిగ్గుపడుతున్నా. ఈ సంఘటన చాలా దురదృష్టకరం. సీఎం నితీశ్ కుమార్ పదవీ విరమణ చేయాలి' అని మీడియాతో అన్నారు. కాగా, బీహార్ మాజీ సీఎం, ఆర్జేడీ నాయకురాలు రబ్రీ దేవి కూడా ఈ సంఘటనపై స్పందించారు. 'ఆయన (బీహార్ సీఎం నితీశ్ కుమార్) మానసిక స్థితి సరిగా లేదు. ఆయన మనసు పని చేయకపోతే తన కొడుకును ముఖ్యమంత్రిని చేయాలని డిమాండ్ చేస్తున్నాం' అని అన్నారు. మరోవైపు సీఎం నితీశ్ కుమార్ ఆరోగ్య, మానసిక పరిస్థితిపై ఆర్జేడీ ఎంపీ మిశా భారతి పలు అనుమానాలు వ్యక్తం చేశారు. రోజూ మహిళలను, పిల్లలను ఆయన అవమానిస్తున్నారని ఆరోపించారు. ఈ నేపథ్యంలో బీహార్ ఎవరి చేతుల్లో ఉన్నదో అన్నది ప్రధాని మోదీ, కేంద్ర హెూంమంత్రి అమిత్ షా ఆలోచించాలని సూచించారు.

# మూసీ ప్రక్షాళనకు నిధుల విడుదల చేయండి: ఈటెల



**న్యూఢిల్లీ- నీలగిరివార్త :** మూసీ ప్రక్షాళన, మురుగునీటి శుద్ధికి కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు కేటాయించాలని మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ కోరారు. పార్లమెంట్‌లో మాట్లాడిన ఆయన.. శుభ్రమైన తాగునీటి కోసం తెలంగాణకు నిధులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ నగరంలో పట్టణీకరణ వేగంగా పెరిగిపోతుండటంతో.. నీటికి ఇబ్బందులు తలెత్తు తున్నాయన్నారు. ఇక, పెరుగుతున్న జనాభా అవసరాలను తీర్చడానికి రాష్ట్ర ప్రభుత్వాలు తగినంత మౌలిక సదుపాయాలు, సేవలను అందించడంలో ఇబ్బంది పడుతున్నాయని పేర్కొన్నారు. ఈ సవాళ్లను గుర్తించి కేంద్రం స్మార్ట్ సిటీ-స్, అమృత్ పథకాల కింద నిధులు ఇవ్వడం ఎంతో ప్రశంసనీయ మైందన్నారు.

# బొగ్గు ఉత్పత్తిలో గణనీయమైన ప్రగతి

- **వందకోట్ల టన్నుల మైలురాయిని దాటిన భారత్**
- **ఇంధనశక్తిలో స్వావలంబనకు నిదర్శనమన్న మోడీ**



**న్యూఢిల్లీ- నీలగిరివార్త :** ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో బొగ్గు ఉత్పత్తిలో 100 కోట్ల టన్నుల మైలురాయిని భారత్ దాటింది. ఇది దేశానికి గర్వ కారణమని ప్రధాని నరేంద్ర మోడీ శుక్రవారం అభివర్ణించారు. ఇంధన శక్తి భద్రత, స్వావలంబన విషయంలో దేశం నిబద్ధతకు ఇది సూచిక అని ప్రధాని మోడీ పేర్కొన్నారు. విద్యుత్ ఉత్పత్తిలోను, పలు పరిశ్రమల్లో ఇంధనంగా ప్రధానంగా ఉపయోగిస్తుండే బొగ్గు ప్రపంచ ఐదవ పెద్ద ఆర్థిక వ్యవస్థకు ప్రధాన ఇంధన వనరుగా ఉంటున్నది. భారత్ 2023-24 సంవత్సరంలో 997.83 మిలియన్ టన్నుల బొగ్గును ఉత్పత్తి చేసింది. 'ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 100 కోట్ల టన్నుల మేరకు బొగ్గు ఉత్పత్తి చేయడాన్ని 'భారత్‌కు గర్వకారణం'గా ప్రధాని మోడీ సామాజిక మాధ్యమం 'ఎక్స్' పోస్ట్‌లో అభివర్ణించారు. '100 కోట్ల టన్నుల మైలురాయిని దాటడం గణనీయమైన విజయం. ఇంధన శక్తి భద్రత, ఆర్థిక వృద్ధి, స్వావలంబన పట్ల మన నిబద్ధతకుఇది ప్రతీక' అని ఆయన పేర్కొన్నారు. ఈ రంగంతో సంబంధం ఉన్న వారందరి అంకితభావాన్ని, గట్టి కృషిని ఇది ప్రతిబింబిస్తోందని మోడీ తెలిపారు. ఈ విజయం గురించి ప్రకటనతో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి సామాజిక మాధ్యమంలో చేసిన పోస్ట్‌పై ప్రధాని మోడీ ఆ వ్యాఖ్య చేశారు. అత్యంత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, సమర్థ విధానాలతో భారత్ ఉత్పత్తిని హెచ్చించడమే కాకుండా సుస్థిర, బాధ్యతాయుత గనుల తవ్వకం జరిగేలా చూసిందని మంత్రి తెలిపారు.'ఈ విజయం పెరుగుతున్న మన విద్యుత్ డిమాండ్లను తీరుస్తుంది, ఆర్థిక వృద్ధికి దోహదం చేస్తుంది, ప్రతి భారతీయునికి సముజ్వల భవిష్యత్తును సాధ్యం చేస్తుంది' అని కిషన్ రెడ్డి సూచించారు, ప్రధాని నరేంద్ర మోడీ దూరదృష్టితో కూడిన నాయకత్వంలో భారత్ ప్రపంచ ఇంధన శక్తిలో అగ్రగామి దిశగా పయనిస్తోందని ఆయన అన్నారు. ఈ మైలురాయి సాధనలో బొగ్గు రంగంలో శ్రామిక శక్తి కృషిని కూడా కిషన్ రెడ్డి శ్లాఘించారు. 202425 ఆర్థిక సంవత్సరానికి బొగ్గు మంత్రిత్వశాఖ కార్యాచరణ ప్రణాళిక ప్రకారం, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 108 కోట్ల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయాలన్నది లక్షం.

# లండన్‌లో ఎన్నారైలతో చిరు భేటీ

- **వారి ఆప్యాయతకు ముగ్ధుడైన చిరంజీవి**
- **తన కుటుంబ సభ్యులతో ఉన్నట్లుగా ఉందని వెల్లడి**



**హైదరాబాద్- నీలగిరివార్త :** సినీనటుడు చిరంజీవికి మరో అరుదైన పురస్కారం లభించిన సంగతి తెలిసిందే. ప్రఖ్యాత లండన్ బ్రిడ్జ్ ఇండియా సంస్థ మెగా స్టార్‌కు జీవిత సాఫల్య పురస్కారాన్ని అందించింది. అంతే కాకుండా యునైటెడ్ కింగ్‌డమ్ హౌస్ ఆఫ్ కామన్స్‌లో అక్కడి ఎంపీలు మినిస్టర్లు, ఇతర ఎన్నారైలు చిరంజీవిని సత్కరించారు. ఈ సందర్భంగా చిరంజీవి లండన్ లో ఉన్న తెలుగు వారితో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. 'మీతో మాట్లాడుతుంటే నా కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్నట్టే ఉంది. మీరంతా ఎప్పుడో ఒక టైమ్ లో నా సినిమాలను లేదా పాటలను విని స్పందించే ఉంటారు. మీ మాటలు నా దాకా చేరుతూనే ఉన్నాయి. ప్రపంచంలో ఉన్న తెలుగు వాళ్లతో కలవాలని ఎప్పుడూ ఎదురు చూస్తుంటాను' అన్నారు. మీరందరూ నా అన్నదమ్ములు, అక్కా తమ్ముళ్ల లాంటి వారు. మీ అందరి ఇంటికి వచ్చి నా చెల్లెమ్మల చేతి వంటలు తినాలని ఉంది. ఆ అవకాశం ఎప్పుడు వస్తుందో తెలియదు. కచ్చితంగా ఆ అవకాశం త్వరలోనే రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటు-న్నాను. నాకు భేషజాలాలు లేవు. నేను సినిమాల్లో అనుకున్న స్థాయికి వచ్చాను. నా తమ్ముడు పవన్ కల్యాణ్ రాజకీయాల్లో నా ఆశలను కొనసాగిస్తున్నాడు. అతనికి మనందరి ప్రేమ అవసరం ఉంది. మరిన్ని విజయాలు సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుందాం' అంటూ చిరంజీవి చెప్పుకొచ్చారు. గత రెండు రోజులుగా చిరంజీవి యుకెలో పర్యటిస్తుండగా, తెలుగు వారితో, ఫ్యాన్స్‌తో ముచ్చటిస్తూ ఆసక్తికర విషయాలు పంచుకుంటున్నారు. ఇక ఇదే సమయంలో ప్రధాని మోదీతో మాట్లాడిన విషయాలని కూడా గుర్తు చేసుకున్నారు.. పవన్ కళ్యాణ్ ఎమ్మెల్యేగా గెలిచి ప్రమాణ స్వీకారం చేసిన రోజు స్టేజిపై పవన్ మోదీని చిరంజీవి దగ్గరికి తీసుకెళ్లి మాట్లాడించడం మనం చూశాం. అందుకు సంబంధించిన వీడియోలు తెగ వైరల్ అయ్యాయి. ఆ రోజు చిరు కళ్లలో సంతోషం మనం ఎన్ని వేల కోట్లు-ఇచ్చిన కొనలేనిది.ఇక అదే సందర్భంలో చిరంజీవి, పవన్ కళ్యాణ్ , మోదీ కలిసి మాట్లాడుకున్న విజువల్స్ వైరల్ అయ్యాయి. అయితే తాజాగా యూకే ఫ్యాన్స్ మీట్ లో చిరంజీవి ఆ రోజు మోదీ తనతో ఏం మాట్లాడారో వివరించారు. ఆ రోజు మోదీ గారు మాట్లాడిన మాటలు నాకు ఇంకా గుర్తు ఉన్నాను. ఎమ్మెల్యేగా పవన్ గెలిచి నా ఇంటికొచ్చిన వీడియో మోదీ చూశారట. తమ్ముడిని ఆహ్వానించి, ఆశీర్వదించిన తీరు ఆయన హృదయాన్ని తాకిందని, అది చూసి కన్నీళ్లు కూడా వచ్చాయని మోదీ చెప్పారని చిరంజీవి స్పష్టం చేశారు. అన్నదమ్ములు ఎలా ఉండాలో మీరు చూపించారని ఆయన మెచ్చుకున్నారు అంటూ మెగాస్టార్ తెలిపారు. ఈ విషయాన్ని గతంలో సోషల్ మీడియాలో పంచుకున్న చిరంజీవి ఇప్పుడు యూకే ఫ్యాన్స్ ముందు చెప్పారు.

# జడ్జింట్లో నోట్ల కట్టలు!

మొదటిపేజీ తరువాయి..

సర్వోన్నత న్యాయస్థానం తీర్పుల్లో సూచించినట్లుగా అంతర్గత దర్యాప్తు ప్రారంభించాలని వారు కోరినట్లు తెలుస్తోంది.జస్టిస్ వర్మ నివాసంలో మార్చి 14న అగ్ని ప్రమాదం జరగగా అగ్నిమాపక దళాలు మంటలను ఆర్పారు. అదే సమయంలో వర్మ నివాసంలో భారీగా నడదును గుర్తించి, ఐటి అధికారులకు సమాచారం ఇచ్చారు. అయితే ప్రమాద సమయంలో వర్మ నగరంలో లేరు. ఈ క్రమంలో ఆరోపణలు రావడంతో కొలీజియం విచారణ చేపట్టింది. యశ్వంత్ వర్మను అలహాబాద్ హైకోర్టుకు బదలీ చేయాలనే సూచనలు కూడా వచ్చాయి. ఆ దర్యాప్తు సుప్రీం కోర్టు తీర్పుల్లో సూచించినట్లుగా అంతర్గత విచారణ కాదు. ఆ ఘటనపై ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి నుంచి ప్రాథమిక నివేదికను కూడా సుప్రీం కోర్టు కొలీజియం కోరనుంది.. భారత ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా సారథ్యంలోని కొలీజియం వెంటనే కార్యోన్ముఖమై తక్షణ సమావేశం నిర్వహించింది. జస్టిస్ వర్మను తొలుత పని చేసిన అలహాబాద్ హైకోర్టుకు బదలీ చేసే ప్రక్రియకు కొలీజియం శ్రీకారం చుట్టినట్లు తెలుస్తోంది. ప్రాథమిక దర్యాప్తు ప్రారంభించడం కేవలం ఒక చర్య అని, కొలీజియం ఈ విషయమై మరింతగా క్రియాశీలం కావచ్చునని తెలుస్తోంది. దేశ రాజధానిలో జస్టిస్ వర్మ అధికార నివాసంలో నగదు కట్టలు కనిపించడానికి సంబంధించిన వివాదం గురించి, ఆ దరిమిలా కొలీజియం సంప్రదింపుల గురించి తొలుత ఒక ప్రముఖ ఆంగ్ల దినపత్రిక తెలియజేసింది. కొలీజియం సిఫార్సును కేంద్రం ఆమోదించిన తదుపరి జస్టిస్ వర్మ ప్రతిపాదిత బదలీ చోటు చేసుకుంటుంది. కొలీజియం తన సిఫార్సును అధికారికంగా ఇంకా పంపవలసి ఉంది. జస్టిస్ వర్మ అధికార నివాసంలో మంటలను ఆర్పివేసేందుకు వెళ్లిన ఢిల్లీ అగ్నిమాపక శాఖ అధికారుల కంట పడినట్లుగా పేర్కొంటున్న అధికారిక నగదు మొత్తం ఇంకా తెలియరావలసి ఉంది. ఢిల్లీ హైకోర్టు వెబ్‌సైట్ సమాచారం ప్రకారం, జస్టిస్ వర్మ 1992 ఆగస్టు 8న న్యాయవాదిగా నమోదయ్యారు. 2014 అక్టోబర్ 13న అలహాబాద్ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా నియుక్తుడయ్యారు. 2016 ఫిబ్రవరి 1న అలహాబాద్‌హైకోర్టు శాశ్వత న్యాయమూర్తిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆయన ఆ తరువాత 2021 అక్టోబర్ 11న ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తిగా నియుక్తుడయ్యారు. ఆయన ప్రస్తుతం అమ్మకం పన్ను, జిఎస్‌టి, కంపెనీ అప్పీళ్లు, ఇతర అప్పీళ్ల కేసులను పరిశీలిస్తున్న డివిజన్ బెంచ్‌కు సారథ్యం వహిస్తున్నారు. ఇది ఇలా ఉండగా, ఢిల్లీ హైకోర్టులో అత్యంత సీనియర్ న్యాయమూర్తుల్లో రెండవ స్థానంలో ఉన్న జస్టిస్ వర్మ శుక్రవారం కోర్టులో బాధ్యతలు నిర్వర్తించలేదు. ఆ విషయాన్ని హైకోర్టు మాస్టర్ న్యాయవాదులకు తెలియజేశారు.

# నేడు చెన్నైలో జేఏసీ భేటీ

మొదటిపేజీ తరువాయి..

నాయకులతో తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముందు స్టాలిన్ ఓ వీడియోను విడుదల చేశారు. అందులో జనాభా ప్రాతిపదికన విభజన జరిగితే రాష్ట్రాల హక్కులకు భంగం వాటిల్లుతుందని ఆయన ఆరోపించారు. శుక్రవారం ఎక్స్ వేదికగా ఓ వీడియోను పంచుకున్నారు. జాయింట్ యాక్షన్ కమిటీ- సమావేశానికి హాజరవుతున్న ఆంధ్రప్రదేశ్ , తెలంగాణ , కేరళ, కర్ణాటక, ఒడిశా, పశ్చిమ బెంగాల్, పంజాబ్ నాయకులకు నా హృదయపూర్వక స్వాగతం. మార్చి 5న జరిగిన అఖిలపక్ష సమావేశం ఒక మైలురాయి. 2026 ఏడాదిలో జరిగే పునర్విభజన జనాభా ప్రాతిపదికన జరిగితే పార్లమెంటులో మన ప్రాతినిధ్యం తీవ్రంగా దెబ్బతింటుంది. ఇది కేవలం ఎంపీల సంఖ్య గురించి మాత్రమే కాదు.. రాష్ట్ర హక్కుల భంగం గురించి. అందుకే దీనిపై భాజపా తప్ప మిగిలిన పార్టీలన్నీ ఏకమయ్యాయి. తమిళనాడులోని 58 పార్టీలు సైతం విభేదాలను పక్కనపెట్టి సముచితమైన పునర్విభజనకు ఒక్కటయ్యాయి. జనాభా ప్రాతిపదికన పునర్విభజనను తొలుత తమిళనాడు వ్యతిరేకించింది. దీనికి అన్ని రాష్ట్రాలు చేతులు కలపడంతో ప్రస్తుతం ఇది ఒక జాతీయ ఉద్యమంగా మారింది' అని స్టాలిన్ పేర్కొన్నారు. ఈసందర్భంగా శనివారం జరిగే సమావేశం దేశ భవిష్యత్తును రూపొందించే ఉద్యమానికి నాంది అని ఆయన అభివర్ణించారు. ఈనెల 5న స్టాలిన్ నేతృత్వంలో చెన్నైలో అఖిలపక్ష సమావేశం జరిగింది. అందులో పునర్విభజనను ఏకగ్రీవంగా వ్యతిరేకిస్తున్నట్లు అఖిలపక్ష సమావేశం తీర్మానించింది. పార్లమెంటు సభ్యుల సంఖ్యను పెంచే పక్షంలో 1971 జనాభా లెక్కల ఆధారంగా ఇరు సభల్లో రాష్ట్రాల మధ్య ప్రస్తుతమున్న నిష్పత్తి మేరకు నియోజకవర్గాల సంఖ్యను పెంచడానికి అవసరమైన రాజ్యాంగ సవరణలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈక్రమంలో పునర్విభజన వల్ల జరిగే నష్టాలు, తీసుకోవాల్సిన నిర్ణయాలపై చర్చించేందుకు కలిసి రావాలని ఏడు రాష్ట్రాల సీఎంలకు స్టాలిన్ లేఖలు రాశారు. ఈనెల 22న చెన్నైలో నిర్వహించే సమావేశానికి ప్రతినిధులను పంపాలని ఆయన అందులో కోరారు. దీనికోసం తెలంగాణ నుంచి సిఎం రేవంత్ రెడ్డి హాజరవుతున్నారు.

# రాజకీయ లబ్ధికోసమే హిందీ వివాదం

మొదటిపేజీ తరువాయి..

అన్ని భాషలూ దేశానికి ఓ నిధి లాంటిది. హిందీ కూడా ఇతర భాషలకు సోదర భాషే అని అమిత్ షా అన్నారు. భాష పేరిట విభజన తీసుకొచ్చేందుకు చేపట్టే చర్యలేవీ ఫలించవన్నారు. మోదీ ప్రభుత్వం రాజ్యభాషా విభాగాన్ని ఏర్పాటు- చేసిందని చేశారు. తెలుగు, తమిళం, పంజాబీ, అస్సామీ.. ఇలా అన్ని భాషలనూ ప్రాచుర్యం కల్పించడం దీని ముఖ్య ఉద్దేశమని వివరించారు. ఇకపోతే ప్రధాని మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదం పట్ల కఠిన వైఖరి అనుసరిస్తోందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. కశ్మీర్‌లో ఇప్పుడు సాధారణ పరిస్థితులు నెలకొంటున్నాయని, అక్కడి యువకులు ఉద్యోగాలు చేసుకుంటు-న్నారని తెలిపారు. సినిమాహాళ్లు నిండుతున్నాయని వెల్లడించారు. గత ప్రభుత్వాల పనితీరుపై మండిపడ్డారు. అవి ఉగ్రవాదుల పట్ల మెతకవైఖరి అనుసరించాయని దుయ్యబట్టారు. జమ్మూకశ్మీర్, ఈశాన్య భారతంలోని ఉగ్రవాదం, తీవ్రవాదం దేశ వృద్ధికి ఆటంకాలు. వాటి వల్ల 92వేల మంది ప్రాణాలు కోల్పోయారు. మోదీ ప్రభుత్వ పాలనలో జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదం వల్ల మరణాలు 70 శాతం తగ్గాయి. ఉగ్రఘటనలు గణనీయంగా తగ్గుముఖం పట్టాయి. ఆర్టికల్ 370ని రద్దు చేయడం ద్వారా 'ఒకే రాజ్యాంగం- ఒకే జెండా' అనే రాజ్యాంగ నిర్మాతల కలను మోదీ ప్రభుత్వం నెరవేర్చింది. ఇప్పుడు కశ్మీర్‌లో సాయంత్రం పూట కూడా సినిమాహాళ్లు తెరిచే ఉంటున్నాయి. జీ20 సమావేశాలు జరిగాయి. 2019 నుంచి 2024 వరకు అక్కడి యువతకు 40వేల ప్రభుత్వ ఉద్యోగాలు లభించాయి. స్వయం ఉపాధి పొందుతున్న వారి సంఖ్య, పెట్టు-బడులు పెరిగాయన్నారు. ఉరి, పుల్వామా ఘటనలు జరిగిన రోజుల వ్యవధిలో మెరుపు దాడులు, వైమానిక దాడులు చేసిన ఈ ప్రభుత్వం పాకిస్థాన్‌కు గట్టి బదులిచ్చింది. అలాగే మార్చి 31, 2026 నాటికి వామపక్ష తీవ్రవాదం అంతమవుతుంది. రాజకీయ భావజాలం మద్దతున్న ఉగ్రవాదాన్ని విస్తరించకుండా అడ్డుకుంటాం. అలాగే రూ.1.25 లక్షల కోట్ల విలువైన డ్రగ్స్‌ను సీజ్ చేశామని కేంద్రహోంశాఖ పనితీరుపై చర్చ సందర్భంగా అమిత్ షా వెల్లడించారు.

# అబద్ధాలతో రేవంత్ పాలన

మొదటిపేజీ తరువాయి..

అంచనాలని నేను ఆనాడే చెప్పాను. వారు కాదు పొమ్మన్నరు. రివైజ్డ్ ఎస్టిమేషన్‌లో రూ.27 వేల కోట్లు తక్కువ చేసి చూపారు. ముఖ్యమంత్రేమో రూ.60 నుంచి రూ.70 వేల కోట్లు తక్కువగా వస్తాయని స్వయంగా చెప్పారు. అంటే అంచనా అవాస్తవం అని తేలిపోయింది. ఈ కొటేషన్ ఎవరు చెప్పారోగానీ కాంగ్రెస్ కోసమే చెప్పారు. ఎన్నికలకు ముందు మార్పు పేరిట వాగ్దానాలు ఇచ్చారు. ఎన్నికలు అయ్యాక ఆ వాగ్దానాలనే ఏమార్చేశారు. ఈ ఆర్థిక సంవత్సరంలో వడ్డీ లేని రుణాలకు సంబంధించి ఈరోజు వరకు ఒక్క రూపాయి కూడా విడుదల చేసింది లేదు. వడ్డీ లేని రుణాల పరిమితిని గత ప్రభుత్వంలో మేం ఇచ్చిన 5లక్షలకు మించి పెంచింది లేదు. ఇదే శాసనసభలో మేము అడిగిన ప్రశ్నకు సమాధానంగా 5లక్షల వరకే వడ్డీ అందుతుందని ప్రభుత్వమే స్పష్టంగా చెప్పింది. 5లక్షల వరకే వడ్డీ లేని రుణాలు అని మీరే అన్నరు. మళ్లీ మీరే తీసుకున్న మొత్తం రుణానికి వడ్డీ లేని రుణం అని ప్రచారం చేసుకుంటున్నరు. నేను భట్టి గారిని సూటిగా అడుగుతున్నా. మహిళా సంఘాలు తీసుకున్న మొత్తం రుణానికి వీఎల్ఆర్ వర్తిస్తుంది అనే ఉత్తర్వులు ఉంటే చూపండి. లేదా ఈ సభను తప్పుదోవ పట్టించినందుకు, మహిళా లోకాన్ని మోసం చేసిందనందుకు భేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తున్నా. ఎకరానికి రూ.15 వేలు చెల్లిసామన్న సంకల్పం ఏమైంది. రైతులు, కౌలు రైతులకు రైతు భరోసా, రైతు బీమా ఇస్తామని చెప్పారు. ఇప్పుడు కౌలు రైతులను రైతులే చూసుకోవాలంటున్నారు. ఈసారి బడ్జెట్‌లో అసలు కౌలు రైతుల ప్రస్తావనే లేదు. మహిళా సంఘాలకు స్కూల్ యూనిఫామ్స్ కుట్టుకూలీ రూ.50 నుంచి రూ.75కు పెంచి ఇచ్చినట్లు చెప్పారు. రూ.75 కుట్టు కూలీ ఇచ్చిన మహిళా సంఘం పేరు చెప్పాలని లేకపోతే క్షమాపణ చెప్పాలి. ఇందిరమ్మ ఇండ్లకు నిధులు కేటాయించినట్లు చెప్పారు. కాంగ్రెస్ పాలనలో 4.5 లక్షల ఇండ్లు కాదు కాదా.. 4 ఇండ్లు కూడా కట్టలేదు. ఎస్సీ, ఎస్టీల ఇండ్లకు రూ.లక్ష అదనంగా కలిపి రూ.6 లక్షలు ఇస్తామన్నారు. ఈ సారి ప్రసంగంలో రూ.లక్ష మాయమైంది. దళిత, గిరిజనులను ప్రభుత్వం మో సం చేశారు. ఫసల్ బీమాకు రూపాయి ఇవ్వలేదని, ఫసల్ బీమా చేయట్లేదు. జాబ్ క్యాలెండర్.. జాబ్‌లెస్ క్యాలెండర్ అయింది. ట్రిపుల్ ఆర్ ఉత్తరభాగానికి మా ప్రభుత్వ హయాంలో అనుమతులు తెచ్చామన్నారు. భూసేకరణకు రూ.1,525 కోట్లు పెట్టామని గత బడ్జెట్‌లో చెప్పారు. ఏడాదైనా ఒక్క ఎకరా సేకరించలేదు, ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. ఆరు పెండింగ్ ప్రాజెక్టులు పూర్తిచేస్తామని గత బడ్జెట్‌లో చెప్పారు, ఎన్ని ప్రాజెక్టులు పూర్తిచేసి.. ఎంత ఆయకట్టుకు నీళ్లిచ్చారో చెప్పాలి. ఆటో డ్రైవర్లకు రూ.12 వేలు, పంటలకు బోనస్ ఇస్తామని మోసం చేశారు. ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం, విద్యార్థులకు భరోసా కార్డు పేరుతో మోసం చేశారు. ఆదాయం పెంచి హామీలు నెరవేరుస్తామని ఎన్నికలకు ముందు చెప్పారు. కాంగ్రెస్ వైఫల్యం వల్ల రాష్ట్ర ఆదాయంపై ప్రభావం పడింది. రాష్ట్ర ఆదాయం క్షీణిస్తున్న సమయంలో ఏం చేయాలో భట్టి విక్రమార్క చెప్పాలి. ప్రభుత్వ వైఫల్యాలు సరిచేసుకోవాలి లేదా రేవంత్‌రెడ్డి ఫార్ములా ప్రకారం భూములు అమ్మాలి. ఎనుముల వారి పాలనలో ఎన్ని భూములు ఖతం పట్టిస్తారో తెలియదు. గచ్చిబౌలిలో 400 ఎకరాల భూమిని వేలం చేయడం ద్వారా రూ.30 వేల కోట్లు రాబట్టాలని నిర్ణయించారు. టీజీఐఐసీ భూములు తాకట్టుపెట్టి రూ.10 వేల కోట్లు అప్పు తెచ్చారు. హెచ్ఎండీఏ భూములు తాకట్టుపెట్టి రూ.20 వేల కోట్లు అప్పు తెస్తామని చెప్పారు. ఆ రోజు ఫార్మాసిటీకి మేము భూములు సేకరిస్తుంటే ఆ రోజు అక్కడ భట్టి విక్రమార్క, సీతక్క పాదయాత్ర చేసి భూములు ఎలా తీసుకుంటారని ప్రశ్నించారు.

# నిమిషానికి కోటి అప్పు


- **రాష్ట్రంలో ఒక్కో వ్యక్తిపై రుణభారం రూ.2.27లక్షలు**
- **అప్పుల్లో ప్రభుత్వం ఎంతో కాలం నడవదు**
- **బీజేపీఎల్పీ నేత ఏలేటి మహేశ్వరరెడ్డి**



**బ్యూరోఛీఫ్ - నీలగిరివార్త :** తెలంగాణ అప్పు రూ.8.6 లక్షల కోట్లుగా ఉందని బీజేపీ శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. రోజుకు రూ.1700 కోట్లకు పైగా కాంగ్రెస్ సర్కార్ అప్పు చేస్తోందని విమర్శించారు.బడ్జెట్ పై శాసనసభలో చర్చ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిమిషానికి రూ.కోటికి పైగా కాంగ్రెస్ ప్రభుత్వం అప్పులు చేస్తోంది. రాష్ట్రంలో ఒక్కో వ్యక్తిపై రుణభారం రూ.2.27లక్షలుగా ఉంది. పెద్ద ఎత్తున రుణాలుంటే తెలంగాణ ఎలా అభివృద్ధి చెందుతుందో చెప్పాలి. యూపీఏ కంటే ఎన్డీఏ హయాంలో ఆర్థిక సంఘం నిధులు పెరిగాయి. యూపీఏ హయాంలో రాష్ట్రాలకు కేంద్ర పన్నుల్లో 32శాతం వాటా ఉండేది. అప్పుడు కేంద్ర పన్నుల్లో వాటా 2-3 శాతం కూడా పెంచలేదు. మోదీ ప్రభుత్వం వచ్చాక కేంద్ర పన్నుల్లో వాటా 10శాతం పెంచి 42 శాతం చేశారు. పన్నుల్లో వాటా పెంచాక కూడా కేంద్రాన్ని విమర్శించడం సరికాదు అని ఆయన అన్నారు. అప్పుల్లో ప్రభుత్వం ఎంతో కాలం నడవదనే విషయాన్ని రేవంత్ గుర్తించాలని మహేశ్వరరెడ్డి కోరారు.

# టీవీ సీరియల్స్ బంద్ చేయండి

- **పేరెంట్స్‌కు మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి**
- **పరీక్షలు బాగా రాయాలని విద్యార్థులకు హితవు**
- **ఏఐ కంప్యూటర్ ల్యాబ్ ద్వారా విద్యార్థుల పర్ఫామెన్స్**



**బ్యూరో ఛీఫ్ - నీలగిరివార్త :** విద్యార్థుల తల్లిదండ్రులు టీవీ సీరియల్స్ చూడటం బంద్ చేసి, విద్యార్థులకు సహకరించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు విద్యా రంగంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. నల్లగుట్ట, బాలంరాయి ప్రభుత్వ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి సందర్శించారు. ఎఫ్ఎల్ఎన్, ఏఎక్స్ ఎల్,ఏఐఆధారితకంప్యూటర్ ల్యాబ్ ,సైన్స్ ల్యాబ్‌లను ఆయన పరిశీలించారు.అనంతరం పదో తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. పరీక్షలు బాగారాయాలని విద్యార్థుల కు చెప్పారు. విద్యారంగం ప్రాముఖ్యతను గుర్తించి ప్రభుత్వం విద్యపై ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. విద్యార్థులకు అందించే భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేస్తుందని, ఏఐ ఆధారిత కంప్యూటర్ ల్యాబ్ ద్వారా విద్యార్థుల పర్ఫామెన్స్ ఎప్పటికప్పుడు పరిశీలించవచ్చని అన్నారు.

# కాంగ్రెస్, బీజేపీకి ఓట్లే ముఖ్యం

మొదటిపేజీ తరువాయి..

ఆదిలాబాద్‌లో సీసీఐ ఫ్యాక్టరీ వేలానికి పెట్టరని ధ్వజమెత్తారు. అందుకే మంటికైనా ఇంటోడే కావాలని ఊరికే అనలేదన్నారు. 'బయ్యారంలో ఉక్కు పరిశ్రమ పెట్టరు... ఆదిలాబాద్‌లో సీసీఐ ఫ్యాక్టరీ వేలానికి పెడ్తరు. బీజేపీ నుంచి ఎనిమిది మంది ఎంపీలు, ఎనిమిది మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. ఒక్కరూ నోరు తెరిచి దీని గురించి మాట్లాడరు. కాంగ్రెస్ నుంచి ఎనిమిది మంది ఎంపీలు, 64 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. ఒక్కరూ ఈ అన్యాయాన్ని ప్రశ్నించరని నిలదీశారు. ఈ కాంగ్రెస్, బీజేపీలకు ఎప్పటికీ ఓట్లు, సీట్లే ముఖ్యం. తెలంగాణ ప్రయోజనాలు, తెలంగాణ అభివృద్ధి, తెలంగాణ ఆకాంక్షలు ఈ పార్టీలకు పట్టవు.' అని కేటీఆర్ విమర్శించారు.

# రోడ్లపై హరీష్ రావు గొప్పలు

మొదటిపేజీ తరువాయి..

వికారాబాద్ జిల్లాలో రోడ్లులేక పిల్లలకు పెళ్లిళ్లు కావడం లేదని ముక్తసరిగా అన్నారు. ఈంతో హరీష్ రావుకు దిమ్మతిరిగినంత పనయ్యింది. రోడ్లపై మరోరోజు చర్చకు సిద్ధమని చెప్పి తప్పించుకున్నారు. అంతకుముందు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ...గ్రామీణ రోడ్లు, రాష్ట్ర రహదారులకు టోల్ విధించే ఆలోచన లేదని తెలిపారు. కాంట్రాక్టర్లకు ఇవ్వాల్సిన 40 శాతం కూడా ప్రభుత్వమే చెల్లిస్తుందని చెప్పారు. వారికి ఆరు నెలలు లేదా మూడు నెలలకు చెల్లిస్తామన్నారు. ప్రతి గ్రామం నుంచి మండలానికి డబుల్ రోడ్లు వేయిస్తామని తెలిపారు. భారాస హయాంలో సిరిసిల్ల, సిద్దిపేట, గజ్వేల్‌కే రోడ్లు వేశారని చెప్పారు. ఆ మూడు చోట్ల రోడ్లకు చివరికి సింగరేణి నిధులు కూడా వాడారని పేర్కొన్నారు. ఛాలెంజ్ చేస్తున్నా.. రాష్ట్రమంతా తిరిగి చూద్దామా అని హరీశ్‌రావుకు సవాల్ విసిరారు. కోమటిరెడ్డి సవాల్‌ను స్వీకరిస్తున్నట్లు హరీశ్‌రావు తెలిపారు. భారాస హయాంలో ఆర్అండ్‌బీ పనుల గురించి లెక్కలు తీద్దామన్నారు. రోడ్ల గురించి ఒకరోజు ప్రత్యేకంగా చర్చిద్దామని హరీష్ చెప్పారు.

# మైక్రో ఇరిగేషన్‌కు నిధులు ఇవ్వండి

మొదటిపేజీ తరువాయి..

ఆర్థిక సంవత్సరంలో వీలైనంత ఎక్కువగా ఉపయోగించుకోవాలని సీఎం సూచించారు. స్వయం సహాయక మహిళా సంఘాలకు అందించే సోలార్ ప్లాంట్స్ నిర్వహణను నాబార్డుకు అనుసంధానం చేయాలని సూచించారు. కొత్త గ్రామపంచాయతీలకు రూరల్ కనెక్టివిటీ పెంచేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా కొత్త జిల్లాల్లో కొన్ని డీసీసీబీలు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రికి నాబార్డు చైర్మన్ ప్రతిపాదించారు.

# పరీక్ష ఒకటి.. ప్రశ్నపత్రం మరొకటి

మొదటిపేజీ తరువాయి..

ప్రశ్నాపత్రం తారుమారైన విషయం కలెక్టర్ దృష్టికి వెళ్లింది. దీంతో ప్రశ్నాపత్రాల విషయంలో సిబ్బంది నిర్లక్ష్యం, పరీక్ష ఆలస్యంపై కలెక్టర్ సీరియస్ అయ్యారు. ఒక ప్రశ్నాపత్రం బదులు మరో పేపర్ రావడంతో వెంటనే విచారణ జరిపి నివేదిక అందించాల్సిందిగా డీఈవోకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక

మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు

శనివారం 22-3-2025





## ముత్తూట్ గోల్డ్ ఫైనాన్స్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

### కస్టమర్లు తనఖా పెట్టిన గోల్డ్ అమ్ముకుంటున్న సిబ్బంది



ఎమ్మిగనూర్ 21/03/2025 నీలగిరి వార్త

ఎమ్మిగనూరు టౌన్ శివ సర్కిల్ నందుగల ముత్తుట్ గోల్డ్ ఫైనాన్స్ కంపెనీ బంగారంపై రుణాలు ఇస్తామని ప్రకటనలతో ఊదరగొట్టి కస్టమర్లకు అత్యంత వేగంగా రుణాలు అందిస్తామని ప్రజలను నమ్మించి అమాయకమైన ప్రజల దగ్గర నుండి బంగారం కుదవ పెట్టుకొని రుణాలు అందించి మూడు నెలలు కంతు చెల్లించకపోతే మీ బంగారం వేలం పాటలో పోయిందని కస్టమర్లకు చెప్పడం కోస మెరుపు కస్టమర్లు మాకు సమాచారం ఇవ్వలేదని అడిగితే మీకు ఫోన్ చేశాము ఫోన్ స్విచ్ ఆఫ్ ఉంది అని బ్యాంకు సిబ్బంది చెబుతున్నట్లు వినికిడి ఒక బాధితుడు తెలిపిన వివరాల మేరకు ఒక నెల కంతు సరిగా చెల్లించకపోతే అధిక వడ్డీ వేస్తున్నట్లు సమాచారం చాలామంది బాధితులు బ్యాంకు సిబ్బంది మోసాలకు బలై ఎవరికి చెప్పుకోవాలో తెలియక కన్నీటితో గుమ్మున వెళ్ళిపోతున్నారు మరి కొంతమంది బాధితులు బ్యాంకు సిబ్బందిని ప్రశ్నిస్తే మీరు ఎవరికి చెప్పుకుంటారు చెప్పుకోండి మా బ్యాంకు రూల్స్ ఇంతే లేకపోతే రీజినల్ మేనేజర్ ను అడగండి అని బ్యాంకు యాజమాన్యం పొంతనలేని సమాధానం చెబుతున్నట్లు బాధితులు తెలిపారు ముత్తూట్ గోల్డ్ ఫైనాన్స్ కంపెనీ పై జిల్లా కలెక్టర్ చర్యలు చేపట్టి బాధితులకు న్యాయం చేయాలని వారు కోరారు.

## పేద కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కోడేపాక కుమార్ స్వామి



కూకట్ పల్లి మార్చి 21 నీలగిరి వార్త

ఆత్మకూరు మండలం నీరుకుళ్ళ గ్రామానికి చెందిన వేల్పుల సాంబలక్ష్మి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు కోడెపాక కుమారస్వామి వంద కేజీల బియ్యం అందించడం జరిగినది. ఈ సందర్భంగా కోడెపాక కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులను కార్యకర్తలను ఎల్లవేళలా కాపాడుకుంటామని వారికి చేయూతనిచ్చి ముందుకు నడిపించేందుకు తాను ముందు ఉంటానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ ప్రధాన కార్యదర్శి పిట్టల రాజకుమార్ హర్షం పవన్ కుమార్ కోమల్ అఖిల్ మానగాని రాజశేఖర్ హర్షం రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాద స్థలాన్ని పరిశీలించిన అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి




భిక్కనూరు మార్చి 21 (నీలగిరి వార్త)

భిక్కనూరు మండలం బస్వాపూర్ గ్రామంలో ఇటీవల జరిగిన దుర్ఘటనపై అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి శుక్రవారం పరిశీలించారు. గ్రామంలోని పల్లె దవాఖాన వద్ద కొత్త భవనం నిర్మాణం జరుగుతుండగా, విద్యుత్ ఘాతానికి గురై భవన నిర్మాణ కార్మికుడు ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటన నేపథ్యంలో అదనపు ఎస్పీ సంఘటన స్థలాన్ని పరిశీలించి, ఘటన వివరాలను తెలుసుకున్నారు. విద్యుత్ సంబంధిత అధికారులతో మాట్లాడిన చైతన్య రెడ్డి, భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యుత్ సరఫరా వ్యవస్థను మరింత భద్రంగా మార్చాలని, నిర్మాణ ప్రదేశాల్లో భద్రతా ప్రమాణాలు పాటించేలా చూడాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో భిక్కనూరు ఎస్సై ఆంజనేయులు పాల్గొన్నారు. స్థానికులు, బాధిత కుటుంబ సభ్యులు ఎస్పీకి తమ సమస్యలను వివరించారు. అదనపు ఎస్పీ వారిని ఓదార్చి, ప్రభుత్వం తరఫున అవసరమైన సహాయం అందించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ ఘటన స్థానికంగా విషాదాన్ని నింపగా, భవన నిర్మాణాల్లో భద్రతా చర్యలను మరింతగా పాటించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## బ్రాహ్మణ సంక్షేమం కొరకు 100 కోట్లు కేటాయించడం హర్షం

### తెలంగాణ బ్రాహ్మణ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొట్ర సతీష్

నీలగిరివార్త ప్రతినిధి , రంగారెడ్డి జిల్లా




బ్రాహ్మణ సంక్షేమం కొరకు 100 కోట్లు కేటాయించడం హర్షించిన దగ్గ విషయం. ఈ విషయంలో కీలక పాత్ర పోషించిన డాక్టర్ మల్లు రవి గారికి, మంత్రి వర్యులు శ్రీధర్ బాబు, అదేవిధంగా ఆర్థిక శాఖ మంత్రులు భట్టి విక్రమార్క రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి గారలకు హృదయ పూర్వక ధన్యవాదములు తెలియ ఽజేస్తున్నట్లు తెలంగాణ బ్రాహ్మణ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొట్ర సతీష్ కుమార్ ఒక పత్రికా ప్రకటనలో తెలియజేశారు.

## కన్న పేగు ప్రేమ అణచుకుని కన్న కొడుక్కు మరణశాసనం రాసిన తల్లి

- కని పెంచి పెద్ద చేస్తే ప్రయోజకుడు అవుతాడని ఎన్నో ఆశలు
- ఏ మాత్రం కుటుంబం పట్ల బాధ్యత లేకుండా మద్యానికి బానిస
- మత్తులో తల్లి, భార్య బిడ్డలను మానసికంగా,శారీరకంగా చిత్రహింస
- కొడుకు రాజకుమార్‌ను కాళ్ళను తాళ్లతో కట్టేసి ఉరి బిగించి హత్య
- ఘటనాస్థలం చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు

చెన్నూరి అన్వేషి
నీలగిరివార్త ప్రత్యేకం

తన కన్న కొడుకుకు మరణశాసనం తానే రాసిన ఓ తల్లి కథ ఇది!కొడుకును కని పెంచి పెద్ద చేస్తే ప్రయోజకుడు అవుతాడని ఎన్నో ఆశలు పెట్టుకుంది. కానీ పెళ్లి అయిన తర్వాత కొడుకు ప్రవర్తనలో మార్పు రాలేదు. బాధ్యతగా వ్యవహరిస్తూ తల్లి , భార్య పిల్లలను పోషించాలి. కానీ ఏ మాత్రం కుటుంబం పట్ల బాధ్యత లేకుండా మద్యానికి బానిసయ్యాడు. బలాదూర్‌గా తిరగడం, తల్లి, భార్య సంపాదనపై ఆధారపడి వచ్చిన డబ్బులు ఖర్చు చేస్తున్నాడు. ఆ మత్తులో తల్లి, భార్య బిడ్డలను మానసికంగా, శారీరకంగా తీవ్రంగా వేధిస్తున్నాడు. ఎన్నిసార్లు చెప్పినా అతని ప్రవర్తనలో మార్పు రావడం లేదు. వేధింపులు తట్టుకోలేక కన్న పేగు ప్రేమను అణచుకుని కొడుకుకు మరణ శాసనం రాసింది ఓ తల్లి!

భద్రాద్రి కొత్తగూడెంజిల్లా లక్ష్మీదేవిపల్లి మండలం న్యూ గొల్లగూడెంలో దారుణం చోటుచేసుకుంది. రాజ్ కుమార్(40) అనే వ్యక్తి ఏ పనిచేయకుండా తాగుడుకు బానిసై నిత్యం తల్లిని, భార్యాబిడ్డలను చిత్రహింసలకు గురి చేశాడు. డబ్బులు ఇవ్వమని కొట్టడంతో విసిగి పోయారు. ఈ క్రమంలోనే మద్యం సేవించి ఇంటికి వచ్చి తల్లిని కొట్టడంతో తల్లి దూడమ్మ( 60)



తట్టుకోలేకపోయింది. వేధింపులు భరించలేక మద్యం మత్తులో ఉన్న కొడుకు రాజకుమార్‌ను కాళ్ళను తాళ్లతో కట్టేసి ఉరి బిగించి హత్య చేసింది. ఇక తానే ఇంట్లో నుంచి బయటకు వచ్చి స్థానికులకుతెలపడంతోపోలీసులకుసమాచారం ఇచ్చారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. హత్య చేసిన తల్లి దూడమ్మను పోలీసులు అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించారు.

## యువతికి అన్యాయం. న్యాయం కోసం భర్త ఇంటి ముందు నిరసన

- గర్భంలోని పాప మృతిచెందిందని ఈ ఘటనకు భర్త రాకేష్ కారణం
- తన కులం తక్కువదని, చెప్పి అవమానించాడని తెలిపిన భార్య



భిక్కనూరు మార్చి 21(నీలగిరి వార్త)



లింగంపేట్ మండలంలోని కొమాట్‌పల్లి గ్రామానికి చెందిన నెల్లూరి భాగ్య (మాదిగ) మరియు అదే గ్రామానికి చెందిన చిటురి రాకేష్ (బీసీ-డి, ముదిరాజు) నాలుగేళ్లుగా ప్రేమించుకుని 2023 డిసెంబర్ 8న యాదగిరిగుట్టలో ప్రేమ వివాహం చేసుకున్నారు. అయితే, ఈ వివాహానికి కుటుంబ సభ్యులు వ్యతిరేకంగా ఉండగా, జనవరి 18న లింగంపేట్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి తమ పెళ్లి గురించి అధికారికంగా తెలియజేశారు. పోలీస్ స్టేషన్‌లో రాకేష్ లేఖ రాసి, భార్య బాధ్యత తనదే అని చెప్పాడు. అప్పుడు భాగ్య ఆరు నెలల గర్భిణిగా ఉన్నట్లు తెలుస్తోంది. భాగ్య ఆరోపణల ప్రకారం, ఫిబ్రవరి 21న ఆమెకు తీవ్ర కడుపు నొప్పి రావడంతో ఫిబ్రవరి 25న హైదరాబాద్ లోని నిల్లాపూరి ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ వైద్యులు ఆమె ఎనిమిది నెలల గర్భంలోని పాప మృతిచెందిందని తెలిపారు. ఈ విషాదానికి తన భర్త రాకేష్ కారణమని, అతను మానసికంగా తీవ్ర ఇబ్బందులకు గురిచేసినట్లు ఆరోపించారు. తన కులం తక్కువదని, తాను ముదిరాజు కులానికి చెందినవాడని చెప్పి అవమానించాడని ఆమె తెలిపింది. అతని వ్యవహారంపై విసిగిపోయిన భాగ్య, భర్త ఇంటి ముందు నిరసనకు దిగింది. తనకు న్యాయం జరిగే వరకు అక్కడి నుంచి కదిలే ప్రసక్తే లేదని స్పష్టం చేసింది. ఈ ఘటనపై సంబంధిత అధికారుల తగిన చర్యలు తీసుకోవాలని ఆమె కోరుతోంది. లింగంపేట్ పోలీసులు ఘటనపై విచారణ చేపట్టారు.

## ప్రతి ఒక్కరు ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలి





### ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్న గండూరి పావని కృపాకర్ కుఅభినందనలు

నీలగిరి వార్త, సూర్యాపేట:-

ప్రతి ఒక్కరు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని మాజీ ఎమ్మెల్యే లయన్స్ కంటి ఆసుపత్రి చైర్మన్ దోసపాటి గోపాల్, టెక్స్ టైల్స్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గండూరి శంకర్, 45వ వార్డు మాజీ కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని విద్యానగర్ లో ఏర్పాటుచేసిన మెగా ఉచిత వైద్య శిబిరాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. నేటి ఆధునిక యుగంలో డబ్బు కన్నా ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రజల ఆరోగ్యం కొరకు తమ వంతు సహకారంగా ఇలాంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తున్న మాజీ కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్ కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఆరోగ్యమే మహాభాగ్యం అనే నినాదాన్ని ప్రజలంతా నమ్ముతూ ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. ప్రతి ఒక్కరూ ఉదయం కానీ సాయంత్రం కానీ అరగంట పాటు వ్యాయామం చేసేలా దినచర్యని రూపొందించు కోవాలన్నారు. ఈ సందర్భంగా పలు వ్యాధులకు సంబంధించిన 18స్టాల్స్ ఏర్పాటుచేసి 1200 మందికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో టెక్స్ టైల్స్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గండూరి శంకర్ లయన్స్ క్లబ్ సభ్యులు గుడిపూడి వెంకటేశ్వరరావు, దేవి రెడ్డి రవీందర్ రెడ్డి, లక్ష్మారెడ్డి , దూలం నగేష్ ,కర్నాటి సురేందర్ ,కుమ్మరి కుంట్ల లింగయ్య, తల్లాడ రామచంద్రయ్య ,బెజగం ఫణి, సింగిరి కొండ ప్రదీప్ ,పావని యాదగిరి ,బజ్జురి శ్రీనివాస్,వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## రంజాన్ మాసం ఎంతో పవిత్రం

### ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి

నీలగిరి వార్త, సూర్యాపేట:-

రంజాన్ మాసం ఎంతో పవిత్రమైనదని, ముస్లింలు ఎంతో నిష్ఠతో నెలంతా దీక్షలు చేస్తారని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బాలాజీ నగర్ మదీనా మసీద్ లో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ యువజన అధ్యక్షులు కరిముల్లా జావిద్ బేగ్ ఆధ్వర్యంలో జరిగిన ఇఫ్తార్ విందులో పాల్గొని మాటాడారు. ముస్లింలు భక్తిశ్రద్ధలతో రంజాన్ పండుగను జరుపు కోవాలని సూచించారు.

సమాజంలో అందరూ కలిసిమెలిసి జీవించినప్పుడే మత సామరస్యం వెల్లివిరుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మత పెద్దలు అభి మౌలానా, జహీర్, పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్





## యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ తహశీల్దార్ సస్పెండ్

### బీబీనగర్ తహశీల్దార్ శ్రీధర్ ను సస్పెండ్ చేసిన జిల్లా కలెక్టర్



బ్యూరో ఛీఫ్ నీలగిరివార్త

యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం పడమట సోమారం గ్రామంలో ఫీల్డ్ లో ప్లాట్లు ఉన్నప్పటికి క్షేత్రస్థాయిలో పరిశీలన చేయకుండా పాసుబుక్ డేటా కరెక్షన్ ద్వారా పాసుబుక్స్ జనరేషన్ కు బాధ్యులయిన తహశీల్దార్ ను జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేశారు.రెవెన్యూ అధికారులు తప్పిదాలు చేసినట్లయితే చర్యలు తప్పవని హెచ్చరించారు

## చౌట్లపల్లి గ్రామంలో పెద్దమ్మతల్లి జాతరకు హాజరైన లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్, పుట్టి అక్షయ్,నోముల శ్రీకాంత్



**నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:మార్చ్ 21:**
హవేలీ ఘనపూర్ మండలం చౌట్లపల్లి గ్రామంలో పెద్దమ్మ తల్లి జాతరకు లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్‌ను ఆహ్వానించడం జరిగింది. వారి ఆహ్వానాన్ని మన్నించి శుక్రవారం జాతరకు హాజరై పెద్దమ్మ తల్లి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్య క్రమంలో గ్రామపెద్దలు లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్ ను సన్మానించారు. వారి తోపాటు జాతరకు హాజరైనటువంటి ముదిరాజ్ రాష్ట్ర కార్యదర్శి పుట్టి అక్షయ్ కుమార్,మాజీ ఎంపీటీసీ నోముల శ్రీకాంత్,శ్రీ పాల్, పేరూర్ అనిల్,దిడ్డి కృష్ణ లకు సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు,మహిళలు లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్ పాల్గొని అమ్మవారిని దర్శించు కున్నారు. గ్రామ పెద్దలు మాట్లాడుతూ మా ఆహ్వానాన్ని మన్నించి పెద్దమ్మ తల్లి జాతరకు హాజరైనందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## పదవ తరగతి పరీక్షా కేంద్రాలను పరిశీలించిన ఎల్లారెడ్డి డీఎస్పీ



ఎల్లారెడ్డి: ఎల్లారెడ్డి ఆదర్శ పాఠశాలలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతు న్నాయి. ఈరోజు పరీక్షా కేంద్రాలను ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాసరావు సందర్శించి, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. పరీక్షల నిర్వహణను సమీక్షిస్తూ, అధికారులకు అవసరమైన సూచనలు అందించారు. ఈ సందర్భంగా పరీక్షా హాలులో భద్రతా ఏర్పాట్లు, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, ప్రశాంత వాతావరణాన్ని స్వయంగా పరిశీలించారు. పరీక్షలు నిష్పక్షపాతంగా సాగేందుకు పోలీసు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు డీఎస్పీతో పాటు ఎల్లారెడ్డి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ) రవీంద్ర నాయక్ (ఎస్సై) మహేష్, పోలీసు సిబ్బంది కూడా పర్యటించి పరీక్షా కేంద్రాల పరిస్థితులను సమీక్షించారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురి కాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసేందుకు పూర్తి భద్రత కల్పించామని అధికారులు తెలిపారు. ఇప్పటి వరకు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోలేదని, పరీక్షా హాలులో విద్యార్థులకు ప్రశాంత వాతావరణం ఉండేలా చర్యలుతీసుకున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బందితో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పరీక్ష నిర్వహణ అధికారులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ప్రారంభమైన పదవ తరగతి వార్షిక పరీక్షలు

**జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:**
శుక్రవారం నుండి ప్రారంభం అయిన పదవ తరగతి వార్షిక పరీక్షలు మొదటి రోజున ప్రశాంతంగా జరిగాయని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. శుక్రవారం పట్టణంలోని గౌతమ్ ఉన్నత పాఠశాల కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసారు. పరీక్ష కేంద్రంలోని తరగతి గదులను పరిశీలించారు. మాల్ ప్రాక్టీస్ జరుగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 64 కేంద్రాల్లో 12,579 మంది విద్యార్థులకు గాను, 12,552 మంది విద్యార్థులు పరీక్ష రాశారని, 27 మంది గైర్ హాజరయ్యారని తెలిపారు. కలెక్టర్ వెంట కామారెడ్డి తహసీల్దార్ జనార్ధన్ ఉన్నారు.

# పెద్దమ్మ తల్లికి 2వ వార్షికోత్సవ కళ్యాణోత్సవ బోనాల పండుగ

**ముఖ్య అతిథి మాజీ ఎంపీటీసీ నోముల శ్రీకాంత్**

**నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:మార్చి 21:**
హవేలీ ఘనపూర్ మండలం చౌట్లపల్లి గ్రామంలో పెద్దమ్మ తల్లి అమ్మవారికి 2 వ వార్షికోత్సవం బోనాల ఉత్సవాలను హవేలీ ఘనపూర్ మండల మాజీ ఎంపీటీసీ నోముల శ్రీకాంత్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఎలాంటి అసంఘటిత ప్రయత్నాలు జరగకుండా చూశారు. అలాగే ఘనంగా బోనాల పండుగను సంతోషంగా జరుపుకోవాలని గ్రామ ప్రజలందరూ కలిసి మర్యాద పూర్వకంగా బంధువులు బోనాలను, ఎత్తుకోవడం కోసం ఎంత దూరం నుండైనా ఆడపడు చులను,బంధువులను అందర్నీ ఇండ్లలోకి రప్పించు కొని గ్రామంలో శుక్రవారం నాడు 2 వ రోజు గ్రామంలోని పెద్దమ్మతల్లి అమ్మవారికి ప్రతి గడప గడప నుండి ఆడ పడుచులు బోనాలు,మంగళ హారతులు, జలకడ వలు, తలపై ఎత్తుకొని పోతరాజుల నృత్యాలతో యువకుల ఆట పాటలతో బ్యాండు,డప్పు చప్పుల్ల వాయిద్యాలతో పెద్దమ్మతల్లి అమ్మవారికి 2వ రోజు బోనాలను ఘనంగా సమర్పించారు. ఈ



కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హవేలీ ఘనపూర్ మండలం మాజీ ఎంపీటీసీ నోముల శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ బింగరి లక్ష్మి శంకరయ్య,తాజా మాజీ వార్డు మెంబర్ మంద మంజుల యాదగిరి,బండమీది సిద్దయ్య, గడ్డమీది పోచయ్య, మంద పోచయ్య,మంద శంకర్, మిద్దింటి పోచయ్య,బింగరి



బాబు, మత్తమాల రవికుమార్, బింగరి గణేష్,బోయిని దుర్గేష్, నైతిక్, మన్విత్,కీర్తన,శృతి, శివకుమార్,కోనేరు గారి దుర్గయ్య, శానాయిపల్లి భూదయ్య, గుండెబోయిన నర్సింలు, సత్యనారాయణ చౌట్లపల్లి గ్రామస్తుల బంధువులతో పాటు పరిసర చుట్టుప్రక్కల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ సభ్యునికి ఆర్థిక సాయం మాతృమూర్తి మృతి చెందడంతో ప్రెస్ క్లబ్ అండ

**ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మహమ్మద్ రఫీక్..**
**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**
వేములవాడ పట్టణంలోని టీయూడబ్ల్యూజే హెచ్ 143 ప్రెస్ క్లబ్ సభ్యుడు బండి హరీష్ మాతృమూర్తి ఇటీవల మృతి చెందడంతో శుక్రవారం వారి కుటుంబాన్ని టియుడబ్ల్యూజే హెచ్ 143 యూనియన్ అధ్యక్షులు మహమ్మద్ రఫీక్ ఆధ్వర్యంలో యూనియన్ సభ్యులు పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేసి ప్రెస్ క్లబ్ సభ్యులకి 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మహమ్మద్ రఫీక్ మాట్లాడుతూ యూనియన్ సభ్యుడు హరీష్ మాతృమూర్తి మృతి చెందడం చాలా బాధాకరమని యూనియన్ తరపున అతనికి అన్ని విధాల అండగా ఉంటామని ప్రస్తుతం ప్రెస్ క్లబ్ తరఫున ఆర్థిక సహాయం చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు



లాయక్ పాషా వేములవాడ ప్రెస్ క్లబ్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొలిపాక నర్సయ్య ఉపాధ్యక్షులు సయ్యద్ అలీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఒరగంటి విష్ణు ప్రచార కార్యదర్శి దెబ్బట్టి ప్రవీణ్ సోహైల్ రియాజ్‌శ్యామ్‌మరియుప్రెస్‌క్లబ్‌సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలతో నీటి సరఫరా చేయాలి





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:**
ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలతో నీటి సరఫరా చేయాలని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ తొ కలిసి కామారెడ్డి పట్టణం, నియోజకవర్గంలో త్రాగునీటి సమస్య పై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ వేసవి కాలంలో ప్రజలకు త్రాగునీటి సమస్యలు రాకుండా చూడాలని తెలిపారు. త్రాగునీటి సమస్య పరిష్కరించే దిశగా అధికారులు చేయాలు తీసుకోవాలని అన్నారు. సమస్యలు ఉత్పన్నం కాకముందే ముందస్తు చర్యలు చేపట్టాలని అన్నారు. కామారెడ్డి మున్సిపల్ ఏరియాలో అవసరం మేరకు ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయాలని సూచించారు. మిషన్ భగీరథ, మున్సిపల్, పంచాయతీ రాజ్ శాఖల ద్వారా చేపడుతున్న పనులపై ఆయన సమీక్షించారు. మిషన్ భగీరథ ద్వారా చేపట్టే పైప్ లైన్ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. మున్సిపల్ ఏరియాలో రోజుకు రెండు సార్లు పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. పట్టణంలో 33/11 కే.వి. అండర్ గ్రౌండ్ సబ్ స్టేషన్ నిర్మాణానికి అవసరమైన భూమిని గుర్తించి కేటాయించాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ, త్రాగునీటి అవసరాలకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, గ్రామ పంచాయతీ నిధులను వినియోగించుకోవాలని, అవసరమేరకు ఉన్నతాధికారులకు వివరించి నిధుల కోసం ప్రతిపాదనలు సమర్పించాలని తెలిపారు. మిషన్ భగీరథ పైప్ లైన్ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని కోరారు. కామారెడ్డి పట్టణంలో ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని, రంజాన్ పండుగ నేపథ్యంలో రోజుకు రెండుసార్లు పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. పట్టణంలో 33/11 కే.వి. సబ్ స్టేషన్ కోసం అవసరమైన భూమిని గుర్తించాలని అదనపు కలెక్టర్ కు సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు వి.విక్టర్, శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కమీషనర్ రాజేందర్ రెడ్డి, మిషన్ భగీరథ, పంచాయతీ రాజ్, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:**
ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించడం జరుగుతున్నదని, సలహాలు, సూచనలు అందించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటరు జాబితా, ఎన్రోల్మెంట్, మార్పులు చేర్పులు, తొలగింపుల పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గత జనవరి 1, 2024 నుండి ఇప్పటి వరకు జిల్లాలోని జుక్కల్, ఎల్లారెడ్డి, కామారెడ్డి మూడు శాసన సభ నియోజక వర్గాలలో ఫారం 6, 6%ఖ%, 7,8 లు కలిపి 58,501 ఫారాలు అందగా వాటిని పరిశీలించి పలు కారణాల వలన 6310 ఫారాలు తిరస్కరించడం జరిగిందని , 51,969 ఫారాలు ఆమోదించడం, మిగతా 222 ఫారాలు పరిశీలనలో ఉన్నాయని తెలిపారు. ఇందులో జుక్కల్ నియోజక వర్గంలోని 255 పోలింగ్ కేంద్రాల్లో 15611, ఎల్లారెడ్డి నియోజక వర్గంలోని 274 పోలింగ్ కేంద్రాల్లో 16,510, కామారెడ్డి నియోజక వర్గంలోని 266 పోలింగ్ కేంద్రాల్లో 26,304 దరఖాస్తులు అందాయని తెలిపారు. ఆయా ఈఆర్ఒ లు వారి పరిధిలో పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించారని తెలిపారు. ఓటరు జాబితా లపై సలహాలు, సూచనలు అందించవచ్చని తెలిపారు. పార్టీల ప్రతినిధులు వారి పార్టీ తరపున బూత్ స్థాయి ఏజంట్ల ను నియమించాలని కోరారు. ఆయా బూత్ లలో జరిగే విషయాలు బూత్ స్థాయి ఏజెంట్లకు తెలియపరచడం జరుగుతుందని వివరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, ఆర్డీఓ కే.వీణ, కామారెడ్డి తహసీల్దార్ జనార్ధన్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సరళ, నాయబ్ తహసీల్దార్ అనీల్, ఎన్నికల విభాగం సిబ్బంది, రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరు విలేకరులపై కేసు నమోదు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:**
బైక్ షాపులో డబ్బులివ్వాలని డిమాండ్ చేసిన ఇద్దరు విలేకరులపై కేసు నమోదు చేసినట్లు భిక్కనూరు ఎస్సై ఆంజనేయులు తెలిపారు. భిక్కనూరుకు చెందిన లింగాల నవీన్ గౌడ్, అర్జున్ అనే ఇద్దరు వ్యక్తులు ఒక ఆన్లైన్ వార్త పత్రిక, యూట్యూబ్ ఛానల్ విలేకరులమని చెప్పి స్థానిక శ్రీ సిద్ధిరామేశ్వర మోటార్స్ షాపులోకి అక్రమంగా ప్రవేశించారన్నారు. షాపు ఓనరును అందులో పని చేస్తున్న గడ్డం శ్రీలతను డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేసి వారిని భయభ్రాంతులకు గురి చేశారని చెప్పారు. గతంలో కూడా ఈ




ఇద్దరు వ్యక్తులు సదరు షాపు వారిని బెదిరించినట్లు అందిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

## పదవ తరగతి పరీక్షా కేంద్రాలను సందర్శించిన కామారెడ్డి జిల్లా ఎస్పీ





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:**
కామారెడ్డి జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఎస్.ఎస్.సి. పరీక్ష కేంద్రాల సందర్శన, బందో బస్తు ఏర్పాట్లు పరిశీలన, సిబ్బందికి కీలక సూచనలు చేయడం జరిగింది. కామారెడ్డి టౌన్ నందు బాయ్స్ హై స్కూల్ మరియు దోమకొండ బాయ్స్ హై స్కూల్ పరీక్షా కేంద్రాలను సందర్శించి, అక్కడి భద్రతా ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. పరీక్షా సమయంలో విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్ ను సమర్థంగా నియంత్రించాలి అని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా, పరీక్షా కేంద్రాల వద్ద అవాంఛనీయ ఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని, అలాగే శాంతి భద్రతల పరిరక్షణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని పోలీసు సిబ్బందికి సూచనలు ఇచ్చారు.
ఎస్పీ వెంబడి కామారెడ్డి ఏఎస్పి చైతన్య రెడ్డి, టౌన్ ఎస్హెచ్ఓ చంద్రశేఖర్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ తిరుపయ్య మరియు సిబ్బంది కలరు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా ప్రపంచ కవితా దినోత్సవం వేడుకలు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:**
పాల్వంచ: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ లో శుక్రవారం నాడు ప్రపంచ కవితా దినోత్సవం వేడుకలను ఇంగ్లీష్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇంగ్లీష్ డిపార్ట్మెంట్ అధిపతులు శ్రీమతి లీలా సౌమ్య మరియు భాను ప్రవీణ్ మాట్లాడుతూ కవిత్వం మన భావోద్వేగాలను, అనుభవాలను, ఆనందాన్ని మరియు బాధలను అందంగా వ్యక్తపరిచే అత్యంత సృజనాత్మకమైన రూపమని, కవిత్వం నిజ జీవితానికి ప్రాణం పోసే ఒక సాహిత్య ప్రక్రియ అని అన్నారు. షేక్స్పియర్, జాన్ కీట్స్, వర్డ్స్ వర్త్, టెన్నిసన్, రవీంద్రనాథ్ ఠాగూర్, ఆర్ కె నారాయణ్, రాజారావు వంటి రచయితలు తమ రచనలలో జీవితం ప్రకృతి ప్రేమ మతం మానవత్వం భగవంతుడు స్వేచ్ఛ వంటి విషయాలను గూర్చి సృజనాత్మకంగా వివరించారని పేర్కొన్నారు. అధ్యక్ష ఉపన్యాసంలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి పద్మ ఆంగ్ల భాష ప్రాధాన్యతను, ఉపాధి అవకాశాలను గూర్చి వివరిస్తూ, ఆంగ్ల విభాగ అధిపతులు రచించిన ఆంగ్ల కవితా సంపుటిని ఆవిష్కరించి అభినందించినారు. అనంతరం ఈ కార్యక్రమంలో విద్యార్థులు పి పి టి ద్వారా ఆంగ్ల కవుల జీవితాలను, రచనలను మరియు రాగయుక్తంగా ఆంగ్ల కవితలు ఆలపించిన విధానం ప్రతి ఒక్కరిని విశేషంగా ఆకర్షించినవి. ఆంగ్ల విభాగం అధిపతులు విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేసినారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ మరియు ఇతర అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం అంటే కరెంట్ కోతలే



### - అర కొర పథకాల్లో కోతలే

తాండూరు / నిలగిరి వార్త ప్రతినిధి :

కాంగ్రెస్ ప్రభుత్వం అంటే కరెంటు కోతలే కాదు అరకొరగా ఇస్తున్నటువంటి పథకాల్లో కూడా కోత ఉందని బిజెపి రాష్ట్ర మహిళా మోర్చా కార్యదర్శి, తాండూరు మున్సిపల్ మాజీ కౌన్సిలర్ సాహు శ్రీలత అన్నారు. జీరో కరెంట్ బిల్ ,గ్యాస్ సబ్సిడీ ,రేషన్ కార్డుల విషయానికి వస్తే కుటుంబంలో ఐదు నుంచి 6 మంది ఉండగా కేవలం ఒకరి పేరు రావడమే చాలా విడ్డూరం అన్నారు. ఒక కుటుంబానికి కేవలం 6 కిలోల బియ్యంతో సరిపెట్టుకోవడమనేది చాలా బాధాకరమైనటువంటి విషయం అని ఆరోపించారు. వయసు పైబడిన వారికి పెన్షన్ విషయం కావచ్చు ,విద్యార్థులకు స్కాలర్షిప్ కావచ్చు ,హెల్త్ కార్డ్స్ %జుఃం% కావొచ్చు, ఇలా అనేక రకాల అవసరాలకి రేషన్ కార్డు యొక్క ఉపయోగముంటుంది మరి ప్రభుత్వం కేవలం కుటుంబంలో ఒకరికో లేదా ఇద్దరి పేర్లు రావడం అనేది దీన్ని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర మహిళా మోర్చా కార్యదర్శి మరియు మాజీ మున్సిపల్ కౌన్సిలర్ సాహూ శ్రీలత లక్ష్మీకాంత్ తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కుటుంబ సభ్యుల పేర్లను రేషన్ కార్డులో నమోదు చేయాల్సిందని డిమాండ్ చేయడం జరిగింది.

## పలు సీసీ రోడ్లకు శేరిలింగంపల్లి కార్పోరేటర్ రాగం నాగేందర్ యాదవ్ శంకుస్థాపన

శేరిలింగంపల్లి నీలగిరి వార్త



శేరిలింగంపల్లి డివిజన్ లో మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా రూ. 2 కోట్ల 25 లక్షల వ్యయంతో శేరిలింగంపల్లి డివిజన్ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన..తారానగర్, బాపునగర్, నెహ్రూనగర్, గోపినగర్, మారుతీ నగర్, సెంట్రల్ పార్క్ ఫేస్-1 కాలనీలలో నూతనంగా చేపట్టే సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరేఖపూడి గాంధీ శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..శేరిలింగంపల్లి డివిజన్ అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామని కాంగ్రెస్ పాలనలో క్రమక్రమంగా అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశానికే దీక్షుచిగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ సెక్షన్ డిఈ ఆనంద్, ఏఈ భాస్కర్, డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, మాదాపూర్ డివిజన్ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు కొండల్ రెడ్డి, యాదాగౌడ్, రాంచందర్, రాజు, ఆంజనేయులు, గోవింద్ చారీ, గోపాల్ యాదవ్, నారాయణ, బసవయ్య, వార్డ్ మెంబర్ కవిత గోపాల కృష్ణ, వార్డ్ మెంబర్ రాము, లక్ష్మణ్, సత్యనారాయణ, సుబ్బరెడ్డి, అరుణాచలం, రాజ్ కుమార్, సుధాకర్, పవన్, పద్మారావు, సుధాకర్ రెడ్డి, రవీందర్, రమణయ్య, చారీ, నర్సింహా రెడ్డి, శ్రీనివాస్, అశోక్, నటరాజ్, నర్సింహా, కుటుంబరావు, అలీం, పవన్, దస్తగిర్, తుకారామ్, శశాంక్, ఎజాజ్, నాని, గఫర్, దానయ్య, శ్రీశైలం, సాయి, వెంకటేష్, రియాజ్, రజాక్, ఖాజా, ఎలియాస్, రవి, అబ్దుల్, మహిళా నాయకురాళ్లు తదితర కాలనీవాసులు పాల్గొన్నారు.

## కొండాపూర్ ఏరియా ఆసుపత్రిలో స్వచ్ఛ్ భారత్



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

శేరిలింగంపల్లి, మార్చి 21 ( ): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని కొండాపూర్ ఏరియా ఆసుపత్రి లో జాతీయ చొరవ స్వచ్ఛ్ భారత్ అభియాన్ అనే కార్యక్రమం ఆసుపత్రులలో పరిశుభ్రత మరియు పచ్చదనాన్ని కాపాడుకునే లక్ష్యంతో డాక్టర్ విజయలక్ష్మి డి సి హెచ్ ఓ కామారెడ్డి తన బృందంతో కలిసి కొండాపూర్ ఆసుపత్రిని సందర్శించారు.సూపరిండెంట్ డాక్టర్ రాగిణి రెడ్డి ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ నిర్వహించారు.స్వచ్ఛ భారత్ శుభ్రత, పరిశుభ్రత, పచ్చదనాన్ని కాపాడుకునే లక్ష్యంతోనే ఆసుపత్రిలో స్వచ్ఛభారత్ నిర్వహిస్తున్నా మని, రోగులకు ఇన్ఫెక్షన్ లను రాకుండా నియంత్రించ వచ్చు అని అన్నారు. డి హెచ్ కొండాపూర్‌లో కాయకల్ప్ అసెస్‌మెంట్ పూర్తి చేసారు, ఈ కార్యక్రమంలో ఆర్ .ఎం .ఓ, డాక్టర్ చంద్ర కృష్ణ డాక్టర్లు, నర్సులు, ఆయాలు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## తుమ్మలపల్లి మోహన రెడ్డి దశదిన కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు పలువురు





దేవరకొండ నీలగిరి వార్త

హైదరాబాద్, గచ్చిబౌలిలో గల అవాస హోటల్ లో జరిగిన కమలాపురం వాస్తవిడైన తుమ్మలపల్లి మోహన్ రెడ్డి దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తుమ్మలపల్లి మదన్ మోహన్ రెడ్డి, తుమ్మలపల్లి కృష్ణమోహన్ రెడ్డి,తుమ్మలపల్లి లీలా రవికాంత్ రెడ్డి ముదిగొండ మాజీ ఎంపీటీసీ లు జీవన్ రెడ్డి, బిక్కునాయక్ , మీడియా అండ్ కమ్యూనికేషన్స్ జిల్లా కన్వీనర్ నర్ర బాలు, కాచారం మాజీ సర్పంచ్ నోముల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్పీకర్ గడ్డం ప్రసాద్‌ని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానం

### తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను వికారాబాద్ సర్పంచుల సంఘం అధ్యక్షులు భేరీ రాంచందర్ యాదవ్



శేరిలింగంపల్లి. నీలగిరి వార్త

వికారాబాద్ జిల్లా అభివృద్ధి చేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌ని కలిసి న వికారాబాద్ జిల్లా ఉప సర్పంచ్ల సంఘం అధ్యక్షులు , కాంటెస్ట్ ఎమ్మెల్యేబీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామ్ చందర్ యాదవ్. తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ ని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానం చేసి, వికారాబాద్ జిల్లా అభివృద్ధి గురించి విన్నవించడం జరిగింది. వికారాబాద్ జిల్లా నుండి ముఖ్యమంత్రి అసెంబ్లీ స్పీకర్ గా మీరు ప్రాతినిధ్యం వహిస్తూన్నందుకు చాలా సంతోషదాయకం. హైదరాబాద్ పట్టణానికి ఆనుకుని కూతవేటు దూరంలో ఉన్న వికారాబాద్ జిల్లాలో అభివృద్ధి లేక ముఖ్యంగా పల్లె ప్రాంతాలు సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయని స్పీకర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. వికారాబాద్ జిల్లా ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో భాగంగా ఉన్నప్పుడు నాయకులు అభివృద్ధి చేయలేదని ప్రజలు వాపోతున్నారు. ఇంతకుముందు కూడా అభివృద్ధి పనుల గురించి ముఖ్యమంత్రివర్యుల వారికి వివరించడం జరిగింది. దయచేసి స్పీకర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమ సొంత జిల్లాను పట్టించుకొని అన్ని విధాల అభివృద్ధి చేయాలని స్పీకర్ ని కోరడం జరిగింది. వికారాబాద్ జిల్లాలో సుమారుగా 75% రోడ్లన్నీ అద్వానంగానే తయారై యాక్సిడెంట్లు జరుగుతున్నాయి బాలింతలు వయోవృద్ధులు దవాఖానకు వెళ్లాలంటే కష్టంగానే ఉంది.ముఖ్యంగా పల్లెటూరు రోడ్లు అభివృద్ధి చేయడం అత్యవసరం. రోడ్లు బాగు చేసి అభివృద్ధికి బాటలు వేయాలని కోరడం జరిగింది. వేసవి కాలంలో కూడా నీటి ఎద్దడి రావచ్చు దయచేసి త్రాగునీటి కరువు రాకుండా ప్రజలను కాపాడి నీటి సరఫరా పెంచి వృద్ధిపరచాలని కోరడం జరిగింది .పల్లెల్లో విద్యావ్యవస్థ కుంటుపడింది. పాఠశాలలో ఉపాధ్యాయుల సరైన దామాషా పద్ధతులో లేక సరి అయిన వసతులు లేక బాల బాలికలకు ఇబ్బందిగా ఉంది.విద్యార్థులు లేక కొన్ని స్కూళ్లు కూడా మూత పడి ఉన్నాయి. మండల స్థాయి వరకు వరకు కూడా ప్రైవేటు పాఠశాలలున్నందున ఫీజులు చెల్లించడం పేదలకుతలకు మించిన భారంగా అయింది. బాల బాలికలకు సరైన వసతులు లేవు. బాలికలకు మూత్రశాలలు మరుగుదొడ్లు లేక చదువు మానేస్తున్నారు . ప్రజా సమస్యలు నాయకులు పట్టించుకోవడం లేదని ప్రజలు గోడు వెళ్ళబోసుకు ంటున్నారు. విద్యార్థులు సమస్యలు ఎదుర్కొంటున్నారు . బాలికలకు బాత్రూం మూత్రశాలలు లేక కూడా బాలికల విద్యకు విఘాతం కలుగుతుంది దామగుండం డిఫెన్స్ ప్రాజెక్టులో కోల్పోయిన భూములు ,ఉపాధి పేదలకు ఏదో విధంగా ఉపాధి కల్పించి సహాయం చేసి పొట్టకూటికి జరుగునట్లు చూడాలని కోరడం జరిగింది. దామగుండం అడవిలో ఉన్న పండ్లు ఫలాలు మిగతావి ఉపాధి లాగా లభించేది. దయచేసి పేదల జీవనోపాధికి ఉపాధి గురించి ఆలోచించండి. పర్యాటక ప్రాంతం వలె అనంతగిరిని అభివృద్ధి చేసి దేవాలయాన్ని ఆ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తే పర్యాటకులు మన రాష్ట్రం వాళ్లే కాకుండా కర్ణాటక మహారాష్ట్ర ఆంధ్రప్రదేశ్ వాళ్లు కూడా రావటానికి ఆస్కారం ఉంది దయచేసి పద్మనాభ స్వామిటెంపుల్ అనంతగిరిని అభివృద్ధి పరచాలని స్పీకర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. విద్యా వ్యవస్థ వైద్య వ్యవస్థ పేదలకు అందుబాటులో లేక ఇబ్బంది పడుతున్నారు వైద్య సాయం విషయంలో తమరు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుని వచ్చి మండల్ లెవెల్లో వైద్యం అందినట్లు ఆరోగ్య కేంద్రాలు ఆధునికరించాలని మందులుఆరోగ్య కేంద్రాల్లో అందుబాటులో ఉంచాలని కోరడం జరిగింది. విద్య వైద్యం ఉపాధి మరియు సామాజిక సంక్షేమ ఫలాలు పేదలకు అందునట్లు తమరు సహాయం చేయాలని విన్నవించడం జరిగింది. వయోవృద్ధులకు సమయానికి పెన్షన్ ఇవ్వాలని గ్రామాలను బాగు చేయాలని కోరుతూ, స్పీకర్ ని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర రాజధానికి దగ్గరలో ఉన్న ఉమ్మడి రాష్ట్రంలో అభివృద్ధికి నోచుకోలేదు. వికారాబాద్ జిల్లాను అభివృద్ధి పథంలో చేరునట్లు తమరు శాయశక్తుల కృషిచేసి ముఖ్యమంత్రి వారి సహకారంతో వికారాబాద్ జిల్లాను అభివృద్ధి చేయాలని స్పీకర్ నివాసములో కలిసి మనవి చేయడం జరిగింది. స్పీకర్ ని కలిసిన వారిలో బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ తో పాటు బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ అధ్యక్షులు అశోక్ యాదవ్

గొర్ల కాపరుల అధ్యక్షులు మధు యాదవ్ అభిమానులు పెద్దలు పాల్గొని స్పీకర్ కి వికారాబాద్ జిల్లా అభివృద్ధి గురించి విన్నవించడం జరిగింది. స్పీకర్ పాజిటివ్ గా స్పందించి పూర్తి సహాయం చేస్తానని ముఖ్యమంత్రి కి మాట్లాడుతానని హామీ ఇచ్చారు.

## తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

### వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

శుక్రవారం పదవ తరగతి పరీక్షలు జిల్లా లో 69 సెంటర్ లలో ప్రారంభం కాగా జిల్లాలోని జడ్ పి ఎచ్ ఎస్ బాలురు , జడ్ పి ఎచ్ ఎస్ బాలికలు, సేంట్ అంథోని హై స్కూల్,



సంగం లక్ష్మి బాయి బాలికల స్కూల్ లలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. 12892 మంది విద్యార్థులలో 12832 మంది హాజర య్యారని,60 మంది గైర్హాజరైనట్లు అధికారులు కలెక్టర్ కు తెలిపారు. విద్యార్థులకు తాగునీరు , టాయిలెట్ , విద్యుత్తు , వైద్య సదుపాయాలు కల్పించాలని కలెక్టర్ నిర్వాహకులకు ఆదేశించారు. పరీక్షలు పకడ్బందీగా నిర్వహించి విజయవంతం చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమములో సెంటర్ ఇంచార్జి లు, సంబధిత అధికారులు ఉన్నారు.

## 31 వరకు క్రమబద్ధీకరణ చేసుకుంటే చెల్లించాల్సిన రుసుములో 25% మినహాయింపు

### మార్చి 31 వరకు ప్రభుత్వం అందించిన అవకాశాన్ని వినియోగించుకొని 25% రాయితీ పొందాలని జిల్లా అదనపు కలెక్టర్ సుదీర్



నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

శుక్రవారము హైదరాబాద్ నుండి ప్రిన్సిపాల్ సెక్రటరి దానం కిషోర్ జిల్లా కలెక్టర్ లకు ఎల్ఆర్ఎస్ ప్రక్రియపై వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను ఆమోదించే వాటికి మార్చి 31 వరకు క్రమబద్ధీకరణ 100% పూర్తి చేయాలనీ, చెల్లించాల్సిన రుసుములో 25%



మినహాయింపు ఉంటుందని , అర్బన్, రూరల్, గ్రామా పంచాయతి లలో లే అవుట్ రేగులరైజేషన్ 25 % స్కీం పై అవగాహనా కలిపించుకొని , ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా క్రమబద్ధీకరణ చేసుకోవాలని, మార్చి 31 వరకు ప్రభుత్వం అందించిన అవకాశాన్ని వినియోగించుకొని 25% రాయితీ పొందాలని అన్నారు. జిల్లా నుండి వి సి హాలు నుండి జిల్లా అదనపు కలెక్టర్ సుదీర్ పాల్గొని మాట్లాడుతూ ఇప్పటి వరకు ఎల్ ఆర్ ఎస్ అప్లికేషన్ లు 36995 వచ్చాయని, 1130 ఫ్రీ పెయి డ్ చేయడం జరిగిందని, మిగతా వాటిని నెల 31వరకు పూర్తి చేస్తామని అన్నారు. వీడియో కాన్ఫరెన్సులో జిల్లా పంచాయతి అధికారి జయసుధ, మున్సిపల్ కమిషనర్లు జాకీర్ అహమ్మద్, విక్రం సింహ రెడ్డి, వెంకటయ్య , వేనుగోపాల్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.


## మంచి వాతావరణములో విద్యార్థులు చదువుకునే అవకాశం

### జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

శుక్రవారం క్యాంపు కార్యాలయం నుండి అన్ని వసతి గృహల వార్డెన్‌లతో జూమ్ సమావేశం నిర్వహించారు.. కల్లెక్ట్రేట్ కార్యాలయ విసి హాలు నందు ఎస్సి, బిసి, గిరిజన సంక్షేమ అధికారులు పాల్గొన్నారు. వసతి గృహాల వార్డెన్ల తో అయన మాట్లాడుతూ జిల్లాలో ఉండే అన్ని వసతి గృహాలకు ఇప్పటికే మంజూరు చేసిన నిదులతో వసతి గృహాలలో రిపేర్ పనులు పూర్తి చేశామన్నారు. పనులకు సంబంధించిన ప్రతి హాస్టల్ లో రూప్ లీకేజీ, టై లెట్స్ , రన్నింగ్ వాటర్, కిటికీలు, తలుపులు , త్రాగునీటికి ఆర్ ఓ ప్లాంట్స్ అన్ని మౌలిక సదుపాయాల ఏర్పాట్ల పై మండలం వారిగా పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అన్ని వసతి గృహలకు కలర్ ఇవ్వడం జరిగింది... పెయింటింగ్ పూర్తి చేశారా, ఎక్కడైనా ఏమైనా సమస్యలున్నాయా హాస్టల్ వారీగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇంకనూ ఏ హాస్టల్ లో ఎంత మంది విద్యార్థులు ఉన్నారు, ఎన్ని రూములు ఉన్నాయి , ఏ ఏ పనులు ఇంకా పెండింగ్ ఉన్నవి, చేసిన పనులే కాకుండా ఇంకా మిగిలిపోయిన పనులను పూర్తి చేయాలనీ ఆదేశించారు. మెనూ ప్రకారం భోజనం



పెట్టాలి, పిల్లలు, వారి తల్లి తండ్రులు ఏమంటున్నారు అని వివరాలు అడుగగా హాస్టల్‌లు అన్ని కలర్ వేసి నందున చాలా బాగా కనిపిస్తున్నాయి, పిల్లలు అందరు చాలా సం తోషంగా ఉన్నారని వార్డెన్‌లు తెలిపారు. వెల్ఫేర్ అధికారు లందరు హాస్టల్ లను సందర్శించాలని తెలిపారు. జూమ్ మీటింగ్ లో వి సి హాలు నుండి అదనపు కలెక్టర్ (స్తానిక సమస్తలు ) సుదీర్, ,డి ఆర్ డి ఏ శ్రీనివాస్, సాంఘీక సంక్షేమ అభివ్రుది అధికారి మల్లేశం, బి సి సంక్షేమ అధికారి ఉపేందర్, గిరిజన సంక్షేమ అధికారి కమలాకర్ రెడ్డి, ,ఎస్సి, బి, సి, గిరిజన వసతి గృహాల వార్డెన్లు, తదితరులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి పి ఏ సి చైర్మన్ గాంధీ శ్రీ కృష్ణ కాలనీలో పర్యటన



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

నల్లగండ్లలో శేరి లింగంపల్లి శాసనసభ్యులు అరికెపూడి గాంధీ అన్న సీసీ రోడ్డు ఇన్నోవేషన్ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాలనీ పెద్దలు మహిళలు అలాగే యువతకు గచ్చిబౌలి డివిజన్ నుండి వచ్చిన పెద్దలు మంత్రి ప్రగడ సత్యనారాయణ అలాగే డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి కి శ్రీ కృష్ణ కాలనీ ప్రెసిడెంట్ యల్. లక్ష్మణ్ తరపున ధన్యవాదాలు తెలిపారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం



ఎల్బీనగర్ నీలగిరి వార్త :

సిఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం లాంటిదని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుదీర్ రెడ్డి అన్నారు. ఎల్.బి.నగర్ నియోజకవర్గ పరిధిలోని చైతన్యపురి డివిజన్ గణేష్ పురి కాలనీ కి చెందిన గౌరవ్ గౌడ్(24) గత కొన్ని రోజులుగా వెన్నుముక సమస్యలతో బాధపడుతున్న నేపథ్యంలో వారి కుటుంబసభ్యులు ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుదీర్ రెడ్డి ని సంప్రదించడం జరిగింది. స్పందించిన సుదీర్ రెడ్డి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి వారి కుటుంబసభ్యులకు ఎల్.ఓ.సీ(లెటర్ ఆఫ్ (క్రెడిట్) క్రింద 2,00,000(రెండు లక్షల రూపాయలు)మంజూరు చేయించారు.ఈ సందర్భంగా అట్టి మంజూరు పత్రాన్ని సుదీర్ రెడ్డి గారి చేతులమీదుగా శుక్రవారం బాధిత తల్లి సంధ్యకు అందజేశారు.ఈ కార్యక్రమంలో భారస నాయకులు చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.


## తండ్రి క్రమశిక్షణలో రెండు ఉద్యోగాలు సాధించిన యువకుడు



కూకట్ పల్లి మార్చి 21 నీలగిరి వార్త

హన్మకొండ జిల్లా, ఆత్మకూరు మండలంలోని నీరుకుళ్ల గ్రామంలో రైతు పోతరాజు ఈశ్వరయ్య చాలా కష్ట నష్టాలు ఓర్చుతూ తన కుమారుడైన పోతరాజు. పవన్ ని ఉన్నత చదువులు చదివించారు. తన తండ్రి కష్టానికి ప్రతిఫలంగా పవన్ కుమార్ ఇటీవల రవీంద్ర భారతిలో నిర్వహించిన కొలువుల పండుగ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఏఈగా నియామక పత్రం అందుకున్నారు. అంతకు ముందు విడుదల చేసిన గ్రూప్-4 లోనూ ఉద్యోగం సాధించి ప్రస్తుతం విద్యా శాఖలో పని చేస్తున్నాడు. ఎంతో పట్టుదలతో, ప్రణాళిక బద్ధంగా చదివానని, తన విజయానికి తండ్రి ఈశ్వరయ్య గారు ఎంతో స్ఫూర్తినిచ్చారని పవన్ కుమార్ చెప్పారు.

## డాక్టర్ విజయ్ కుమార్‌ను సన్మానించిన ఎల్ఐసి ఏజెంట్ ఇమ్మడి భద్రయ్య



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని విజయ ఆసుపత్రి అధినేత డాక్టర్ విజయ్ కుమార్ క్లినికల్ కార్డియాలజిస్ట్ ను పట్టణానికి చెందిన గరుడాద్రి వెంకటేశ్వర స్వామి దేవాలయం ఉపాధ్యక్షులు జెడ్ ఎం క్లబ్ మెంబర్ , ఎల్ఐసి ఏజెంట్, ఇమ్మడి భద్రయ్య డాక్టర్ విజయ్ కుమార్ ను శుక్రవారం శాలువాతో ఘనంగా సన్మానించి స్వీట్లు పంచి అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చిన పేషెంట్ కు సి పి ఆర్ చేయడం ప్రత్యక్షంగా ఇమ్మడి భద్రయ్య చూశారని తనను అభినందిస్తూ ముందుకు నడిపించారని తెలిపారు. సోషల్ మీడియా పత్రికల్లో రావడానికి అతనే కారణమని ఇమ్మడి భద్రయ్య లాంటి వ్యక్తి ప్రోత్సహం తనను మరింత ముందుకు నడిపిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్ రాము చౌహాన్ పాల్గొన్నారు.

# ఏప్రిల్ 15లోగా రాష్ట్ర అవార్డుకు చేనేత కళాకారులు దరఖాస్తు చేసుకోవాలి

**చేనేత, జౌళి శాఖ సహాయ సంచాలకులు విజయలక్ష్మీ**



ఖమ్మం, నీలగిరి వార్త బ్యూరో మార్చి -21:

ఏప్రిల్ 15లోగా శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ రాష్ట్ర అవార్డుకు చేనేత కళాకారులు దరఖాస్తు చేసుకోవాలని చేనేత జౌళి శాఖ సహాయ సంచాలకులు యం. విజయ లక్ష్మీ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేనేత కళాకారుల రాష్ట్ర అవార్డునకు ఔత్సాహికుల నుండి దరఖాస్తులు కోరుతుందని, ఈ అవార్డులు చేనేత కళాకారులు, చేనేత డిజైనర్లకు వారి వృత్తిలో నైపుణ్యత, ప్రత్యేకతల ఆధారంగా ఇవ్వనున్నట్లు తెలిపారు. అవార్డు గ్రహీతలకు 25 వేల రూపాయల నగదు బహుమతి, చేనేత శాలువ, మెమొంటో, మెరిట్ సర్టిఫికెట్ తో సత్కరించనున్నట్లు, 2024, డిసెంబర్ 31 నాటికి చేనేత కళాకారులకు 30 సంవత్సరాల పైబడి వయస్సు, చేనేత రంగములో 10 సంవత్సరాలకు తగ్గకుండా అనుభవము, చేనేత డిజైనర్లు 25 సంవత్సరముల పైబడి వయస్సు, చేనేత డిజైన్స్ రంగములో 5 సంవత్సరాలకు తగ్గకుండా అనుభవము కలిగి ఉండాలని అన్నారు.

అర్హతలు కలిగిన ఔత్సాహికులు నిర్ణీత దరఖాస్తు ఫారం నింపి 2025, ఏప్రిల్ 15 లోగా సహాయ సంచాలకులు, చేనేత, జౌళి శాఖ, హన్మకొండ కార్యాలయంలో సమర్పించాలని, తదుపరి వచ్చే దరఖాస్తులు స్వీకరించబడవని, 2025 మే 30 లోపు దరఖాస్తుదారుడి ఉత్పత్తిని మగ్గంపై తనిఖీ చేయడం జరుగుతుందని అన్నారు.దరఖాస్తు ఫారం, ఇతర వివరాల కోసం సహాయ సంచాలకులు, చేనేత, జౌళి శాఖ హన్మకొండ కార్యాలంలో సంప్రదించాలని చేనేత జౌళి శాఖ సహాయ సంచాలకులు యం. విజయ లక్ష్మీ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# శ్రీనివాస్ భార్యకు ఉద్యోగం ఇప్పించండ. టి. ఎన్.జి ఓ వినతి



ఖమ్మం నీలగిరి వార్తా బ్యూరో మార్చి 21

ఇటీవల మరణించిన డిప్యూటీ సి ఎం భట్టి విక్రమార్క గారి వ్యక్తిగత సహాయకులు తక్కెళ్లపల్లి శ్రీనివాస్ భార్యకు ఉద్యోగం కల్పించాల్సిందిగా టి ఎన్ జి ఓస్ జిల్లా కమిటీ శుక్రవారం జిల్లా కలెక్టర్ ముజిమిల్ ఖాన్ ఐ ఏ ఎస్ గారిని కలిసి మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈసందర్భంగా శ్రీనివాస్ భార్య ఇద్దరు ఆడపిల్లలతో జీవనం సాగిస్తోందని కావున పోషనార్ధం ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగాన్ని ఇప్పించి కుటుంబాన్ని ఆదుకోవాలసిందిగా జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాస్ కలెక్టర్ ని కోరారు. దీనికి స్పందించిన కలెక్టర్ తప్పకుండా అవకాశం కలిపిస్తానని హామీఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి వల్లపు వెంకన్న, ప్రచార కార్యదర్శి యర్రమళ్ళ శ్రీను, ఉపాధ్యక్షులు కరంసింగ్, జాయింట్ సెక్రటరీ తాల్లూరి శ్రీకాంత్, ఎస్ కె అస్లాం, శంకర్, సెర్ప్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు జంగం లక్ష్మణ్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెరుగైన వైద్య సేవలను అందించాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

**ఐనవోలు పీహెచ్ సీని తనిఖీ చేసిన కలెక్టర్**



హనుమకొండ నీలగిరి వార్త.

హనుమకొండ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వైద్య సేవల నిమిత్తం వచ్చే రోగులకు మెరుగైన సేవలను అందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా ఐనవోలు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలోని ఇన్ పేషంట్ వార్డును సందర్శించి అక్కడ చికిత్స పొందుతున్న రోగులతో కలెక్టర్ మాట్లాడారు. మెడికల్ ఆఫీసర్ కార్యాలయాన్ని సందర్శించి ఆరోగ్య కేంద్రంలోని వైద్యులు సిబ్బంది హాజరు పట్టికను, స్టాక్ రిజిస్టర్, మెయింటెనెన్స్ రికార్డులను కలెక్టర్ తనిఖీ చేశారు. వైద్యులు, సిబ్బంది వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న కొందరు సమావేశానికి హనుమకొండకు వెళ్ళగా కలెక్టర్ ఆరా తీశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఎన్ని ఆరోగ్య ఉప కేంద్రాలు ఉన్నాయని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాస్ రావును అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చిన ఓఆర్ఎస్ ప్యాకెట్ల డబ్బాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ఓఆర్ఎస్ ప్యాకెట్లను సబ్ సెంటర్ల ద్వారా పంపిణీ చేయాలన్నారు. ఆరోగ్య సేవల కోసం ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రజలకు వైద్యులు సిబ్బంది అందుబాటులో ఉండి సేవలను అందించాలన్నారు. ఈ సందర్భంగా స్థానిక తహసీల్దార్ విక్రమ్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# దోమకొండ, బీబీపేట పోలీస్ స్టేషన్లను సందర్శించిన జిల్లా ఎస్పీ





కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

పోలీస్ స్టేషన్లో సందర్శనలో భాగంగా వారికి సూచనలు ఇస్తూ, పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలి.పోలీస్ స్టేషన్ పరిధిలో విసిబుల్ పోలీసింగ్ ఉండాలి.పోలీస్ స్టేషన్ చుట్టూ పరిసర ప్రాంతాలను, రిసెప్షన్, రికార్డ్, రైటర్ రూమ్ పరిశీలించారు. ఆన్లైన్ బెట్టింగ్స్, బెట్టింగ్ ఆప్స్ మరియు సైబర్ క్రైమ్స్ గురించి, ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. పోలీస్ స్టేషన్ రికార్డులను, సిబ్బంది విధులను పరిశీలించిన జిల్లా ఎస్పీ. కామారెడ్డి జిల్లాలోని దోమకొండ, బీబీపేట పోలీస్ స్టేషన్లను జిల్లా ఎస్పి సందర్శించడం జరిగింది. పోలీస్ స్టేషన్ లలో పని చేసే సిబ్బందికి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చే ఫిర్యాదుదారులను గౌరవంగా వ్యవహరిస్తూ రిసెప్షన్ సెంటర్ నందు ప్రతి ఒక్క ఫిర్యాదుని నమోదు చేసుకొని బాధితులకు సత్వర పరిష్కారం అందించే దిశగా కృషి చేయాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ ఆవరణ పరిశుభ్రముగ ఉంచుకోవాలని తెలియజేశారు. పోలీస్ స్టేషన్ రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ ఉండాలని తెలియజేశారు. రెండు పోలీస్ స్టేషన్ల పరిధిలో రోడ్డు ప్రమాదాలను తగ్గించేదుకు ప్రత్యేకంగా డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టు నిర్వహిస్తూ వాటిని అరికట్టాలని తెలిపారు. దొంగతనాలు జరగకుండా రాత్రి పూట గస్తి బీట్‌లు, పెట్రోలింగ్ నిర్వహించాలని 100 కాల్ కి వెంటనే స్పందించి ఆపదలో ఉన్న వారికి తక్షణ సహాయం అందజేయలాని అన్నారు. అదేవిధంగా రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, యస్.హెచ్.ఒ కు పలు సూచనలు చేశారు. సులభ మార్గంలో అధిక డబ్బులు సంపాధించాలనే అత్యాశతో యువత ఆన్లైన్ బెట్టింగ్స్ ఆన్లైన్ గేమ్స్ ఆడుతూ.. సైబర్ మోసగాళ్ళ చేతిలో చిక్కి డబ్బులు కోల్పోతూ.. అప్పులు చేసి, చేసిన అప్పులను తీర్చలేక తనువును చాలిస్తున్నారని అన్నారు. గేమింగ్ యాప్ ల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఎస్పి సూచించారు. ఈ కార్యక్రమంలో భిక్నూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సంపత్ కుమార్, దోమకొండ యస్.హెచ్.ఓ స్రవంతి, బీబీపేట యస్.హెచ్.ఓ ప్రభాకర్ మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో బీజేపీ అధ్యక్షులు నెల్లూరి విస్తృత పర్యటన

**- జిల్లాలో పొంగులేటి జన్మదిన వేడుకలు**

**నాయకుల సందర్శన**

**- అన్నదానం, రక్తదానంతో పొంగులేటి పుట్టినరోజు సంబరాలు**

**- సేవా కార్యక్రమాలను పరిశీలించిన అధ్యక్షులు.**



ఖమ్మం నీలగిరి వార్తా బ్యూరో మార్చి 21 .

భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు జిల్లాలో విస్తృతంగా పర్యటించారు. బీజేపీ జాతీయ నాయకుడు, తెలంగాణ కోర్ కమిటీ సభ్యుడు, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల సహ ఇంచార్జ్ డాక్టర్ పొంగులేటి సుధాకర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని, జిల్లాలో నిర్వహించిన సేవా కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు.

**- పలు ప్రాంతాల్లో జన్మదిన వేడుకలు.**

ఖమ్మం జిల్లా వ్యాప్తంగా పొంగులేటి సుధాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నెల్లూరి కోటేశ్వరరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కూసంపూడి రవీందర్ లు కల్లూరు, సత్తుపల్లి, మధిర, ఖమ్మం పట్టణం, విప్పనపల్లి, పినపాక తదితర ప్రాంతాలను సందర్శించి, ఆయా చోట్ల నిర్వహించిన సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ప్రత్యేకంగా నిర్వహించిన రక్తదాన శిబిరాలను సందర్శించి, రక్తదాతలను అభినందించారు. సింగరేణి కాలరీస్ సైలో బంకర్ బాధితులకు ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంప్‌ను పరిశీలించి, వైద్య సేవలు అందించిన డాక్టర్లను, బీజేపీ కార్యకర్తలను అభినందించారు.

– పేదలకు అన్నదానం – సేవా కార్యక్రమాలకు నేత ప్రోత్సాహం.

పలు మండల కేంద్రాల్లో నిరుపేదలకు అన్నదానం కార్యక్రమాలు నిర్వహించగా, వాటిలో కోటేశ్వరరావు స్వయంగా పాల్గొని, భోజనం పంపిణీ చేశారు. అలాగే అనాథాశ్రమాలను సందర్శించి, చిన్నారులకు తీపిళ్లు, కొత్త బట్టలు అందజేశారు.ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ, "బీజేపీ సామాజిక సేవకు అంకితమైన పార్టీ. సేవా కార్యక్రమాలు ప్రజల హృదయాల్లో పార్టీకి స్థానాన్ని కల్పిస్తాయి. పొంగులేటి సుధాకర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమైన విషయం. భవిష్యత్తులో మరింత ఉత్సాహంగా సేవా కార్యక్రమాలను కొనసాగించాలి" అని ఆయన తెలిపారు. నెల్లూరి కోటేశ్వరరావు పర్యటన నేపథ్యంలో జిల్లా బీజేపీ కార్యకర్తల్లో విశేష ఉత్సాహం కనిపించింది. పార్టీ బలోపేతానికి తన పూర్తి సహకారం అందిస్తానని వారు తెలిపారు. ఖమ్మం జిల్లాలో బీజేపీ విస్తృతంగా వ్యాపించేందుకు నిరంతరం కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

# వరంగల్ తెలంగాణ సాంఘిక సంక్షేమ డిగ్రీ కళాశాల తరలింపుకు యత్నం

**ఆందోళనలో విద్యార్థులు తల్లిదండ్రులు సిబ్బంది**





వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గం రంగసాయిపేట లో నడుస్తున్న తెలంగాణ సాంఘిక సంక్షేమ డిగ్రీ కళాశాల తరలింపుకు అధికారులు యత్నం చేస్తున్నట్లు సమాచారం. ఉమ్మడి జిల్లా తలమానికంగా నడుస్తున్న సాంఘిక సంక్షేమ డిగ్రీ కళాశాల 2021లో పెంబర్తి నుంచి వరంగల్ కు తరలించారు. ఎన్నో ఉద్యమాలు నిర్వహించి వరంగల్ కు తీసుకువస్తే కొందరు అధికారులు తీరు మిస్మయానికి గురి చేస్తుంది. సుమారుగా 400 మంది విద్యార్థులు 45 మంది అధ్యాపకులు 20 మంది అవుట్ సోర్సింగ్ సిబ్బంది 10 మంది హాస్టల్ నిర్వాహకులతో నడుస్తున్న కళాశాలనే అర్ధాంతంగా తరలించడం పై పలు అనుమానాలకు తావు ఇస్తున్నది.విద్యార్థులకు విద్యార్థుల తల్లిదండ్రులకు అధ్యాపకులకు సౌకర్యంగా నగర నడి ఒడ్డున అందరికీ అందుబాటులో కళాశాల నడుస్తుంటే కొందరు అధికారులు తరలింపు పని వారికి సంబంధించింది కాకపోయినా ప్రభుత్వానికి కుంటి సాకులు చూపిస్తూ తరలింపు కోసం ప్రయత్నాలు చేస్తున్న తీరు విద్యార్థులకు విద్యార్థులు తల్లిదండ్రులకు సిబ్బంది ఆందోళనకు గురి అవుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు నియోజకవర్గ ఎమ్మెల్యే అయినా మంత్రి కలుగజేసుకొని తరలింపును ఆపాలని విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు సిబ్బంది కోరుకుంటున్నారు.

# హైదరాబాద్ విద్యార్థికి ప్రఖ్యాత గణిత అవార్డు

**ప్రపంచ వేగవంతమైన మానవ కాలిక్యులేటర్ ఆధ్వర్యంలో పోటీ.**

**రెండు రౌండ్ల జాతీయ అరిథమెటిక్ ఛాంపియన్‌షిప్**

**పాల్గొన్న 6వేల మంది.**



బ్యూరో చీఫ్ నీలగిరి వార్త.

నగర విద్యార్థి గ్రీషిన్ రాకేష్ అరుదైన ఘనత సాధించాడు. ప్రపంచ వేగవంతమైన మానవ కాలిక్యులేటర్‌గా ఘనత వహించిన నీలకంఠ భాను ఆధ్వర్యంలో ఇటీవల జాతీయ అరిథమెటిక్ ఛాంపియన్‌షిప్ నిర్వహించారు. ఇందులో దేశంలోని 750 నగరాల నుంచి 6వేల మందికి పైగా విద్యార్థులు పాల్గనగా, కేవలం 300 మంది మాత్రమే తుదిరౌండుకు చేరుకున్నారు. ఫైనల్ రౌండులో ఇచ్చిన సమయంలోగా 150కి పైగా ప్రశ్నలకు సమాధానాలిచ్చిన రాకేష్ ఛాంపియన్‌గా నిలిచాడు. ఈ సందర్భంగా రాకేష్ మాట్లాడుతూ, "తుది ఫలితాలు వెల్లడించినప్పుడు చాలా సంతోషంగా అనిపించింది. బాగానే చేశాననుకున్నాను గానీ, ఛాంపియన్ అవుతానని అనుకోలేదు. భాన్జు ప్లే యాప్‌తో నేను రోజూ ప్రాక్టీసు చేసేవాడిని. ప్రతి సెషన్ రికార్డింగులను సమీక్షించుకునేవాడిని. ఈ పోటీ వల్ల లెక్కల విషయంలో నా ఆత్మవిశ్వాసం రెట్టింపైంది" అని చెప్పాడు. రెండో రౌండులో పోటీ చాలా కష్టంగా ఉన్నా అది తనకు చాలా నచ్చిందని, ప్రతి ప్రశ్నకూ కేవలం 30 సెకండ్లలోనే సమాధానాలు ఇవ్వాలని తెలిపాడు.

ఈ సందర్భంగా తమ కుమారుడి విజయం పట్ల రాకేష్ తల్లి డాక్టర్ రాధిక మాట్లాడుతూ, "మా అబ్బాయికి ఛాంపియన్‌షిప్ వచ్చిందని తెలిసి ఎంతో సంతోషంగా అనిపించింది. ఇంత కచ్చితమైన ప్లానింగ్‌తో పోటీ నిర్వహించినందుకు భాన్జుకు ధన్యవాదాలు. మొత్తం పోటీ అంతా చాలా ప్రశాంతంగా సాగిపోయింది" అన్నారు. ప్రపంచంలో అత్యంత వేగవంతమైన మానవ కాలిక్యులేటర్‌గా పేరొందిన నీలకంఠ భాను స్థాపించిన అంతర్జాతీయ గణిత సంస్థ భాన్జు. ఈ పోటీ చాలా థ్రిల్లింగ్‌గా జరిగింది. విద్యార్థులు పోటాపోటీగా పాల్గొని, 18వేల ప్రశ్నలకు సమాధానాలిచ్చారు. తుదిరౌండులోనే 45వేల సమాధానాలు సరిగ్గా రాసినట్లుతేలింది. లెక్కల విషయంలో పిల్లల ఆత్మవిశ్వాసం పెరగడానికి, వాళ్లు లెక్కలను నాలుగురెట్ల వేగంతో చేయడానికి ఈ పోటీలు ఉపయోగపడతాయి.

నీలకంఠ భాను 2020లో మెంటల్ కాలిక్యులేషన్ వరల్డ్ ఛాంపియన్‌షిప్‌ను గెలుచుకున్నారు. ఈ పోటీ గురించి ఆయన మాట్లాడుతూ, "ఎవరూ ఛాంపియన్లుగా పుట్టరు. గంటలకొద్దీ ప్రాక్టీసుతోనే వారు తయారవుతారు. మా జాతీయ అరిథమెటిక్ ఛాంపియన్‌షిప్ ఫైనలిస్టులూ అలాగే చేశారు. చాలా చిన్నవయసులో ఉన్న ఈ పోటీదారులంతా అథ్లెట్లకు ఏమాత్రం తీసిపోరు. దేశవ్యాప్తంగా వచ్చిన వీరంతా 45వేలకు పైగా లెక్కలు చేశారు. పోటీని వారం పాటు నిర్వహించాలని అనుకున్నా ఈ పిల్లలు నిమిషాల్లోనే అంతా పూర్తిచేశారు. ప్రతి గ్రేడు నుంచి వంద మంది విద్యార్థులైతే కేవలం మిల్లీసెకండ్లలోనే చేశారు. ఈ ఛాంపియన్‌షిప్ సాయంతో మేం వారి ఆత్మవిశ్వాసాన్ని మునుపెన్నడూ లేనంత స్థాయికి తీసుకెళ్లగలిగాం" అని చెప్పారు.

# ఎంపీ వద్దిరాజుకు రాష్ట్రపతి ముర్ము ఆహ్వానం





ఖమ్మం నీలగిరి వార్తా బ్యూరో మార్చి 21

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర,కే.ఆర్.సురేష్ రెడ్డి, దీవకొండ దామోదర్ రావు తదితర ఎంపీలతో కలిసి రాష్ట్రపతి భవన్‌లో శుక్రవారం ఉదయం అల్పాహారం తీసుకున్నారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు కొనసాగుతున్న సందర్భంగా ఆనవాయితీ ప్రకారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉభయ సభల సభ్యులను ఆహ్వానించి అల్పాహార విందునిచ్చారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర రాజ్యసభలో తన సహచర సభ్యులు సురేష్ రెడ్డి, దామోదర్ రావులతో పాటు రాష్ట్రపతి ముర్మును కలిశారు, అల్పాహారం,తేనీరు తీసుకున్నారు.

# ఆయుష్ ప్రకాష్‌ను పరామర్శించిన టి ఎన్ జి ఓస్ నాయకులు



ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో మార్చి 21

గుండె సంబంధ ఇబ్బందితో హాస్పిటల్ లో చేరిన సగ్గుర్తి ప్రకాశరావు (ఆయుష్) ను టి ఎన్ జి ఓస్ నాయకులు శుక్రవారం సాయంత్రం పరామర్శించారు. ఐ సి యు లో చికిత్స పొందుతున్న ప్రకాష్ అన్నను కలిసి పరామర్శించారు. అనంతరం ఆయనతో మాట్లాడి సంఘం ఎల్లవేళలా అండగా ఉంటుందని భయపడి, బాధపడొద్దని ధైర్యం చెప్పారు. అలాగే కుటుంబసభ్యులను కలిసి వారితో మాట్లాడి మేమున్నామనే భరోసా కలిపించారు. పరామర్శించిన వారిలో టి ఎన్ జి ఓస్ నాయకులు కరణ్ సింగ్, తాల్లూరి శ్రీకాంత్, తదితరులున్నారు.

# గొర్రెల ఫాంలో అగ్ని ప్రమాదం

**500 మూగజీవాలు సజీవ దహనం**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

గొర్రెల ఫాం (షెడ్డు)కు నిప్పంటుకొని మూగజీవాలు సజీవ దహనమైన ఘటన గురువారం రాత్రి 9 గంటల సమయంలో వరంగల్ నగరంలోని ఖిలావరంగల్ వాకింగ్ గ్రౌండ్ సమీపంలో జరిగింది. ఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకొని వచ్చారు. అప్పటికే సుమారు 500 గొర్రెలు మంటలలో చిక్కుకొని సజీవ దహనం అయ్యాయి. సమాచారం అందుకున్న మిల్స్ కాలనీ సీఐ జూపల్లి వెంకటరత్నం అక్కడికి చేరుకొని జరిగిన సంఘటనను పరిశీలించారు. శుక్రవారం సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా, వరంగల్ ఏసిపి నందిరాం నాయక్ సంఘటనా స్థలానికి చేరుకొని జరిగిన ఘటనను తెలుసుకొని జరిగిన తీరును పరిశీలించారు. అనంతరం క్లూస్ టీం ను రప్పించి ఆధారాలను సేకరించారు. ఖిలావరంగల్ పడమర కోటకు చెందిన గొర్రెల షెడ్డు యజమాని దుగ్గిరాల లక్ష్మణ్ అతని కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం ప్రతిరోజు రాత్రి 8:30 గంటలకు షెడ్డు వద్ద నుండి ఖిలావరంగల్ లోని తమ ఇంటికి వెళ్లి భోజనం చేసి తిరిగి 10 గంటలకు వచ్చి జీవాల వద్దనే పడుకుంటామని తెలిపారు. రోజు మాదిరిగానే గురువారం రాత్రి కూడా 8:30 గంటలకు భోజనానికి వెళ్లానని 9:30 ప్రాంతంలో ఒక వ్యక్తి ఫోన్ చేసి గొర్రెల షెడ్డుకు నిప్పంటుకుందని చెప్పగానే పరుగున వచ్చి చూసేసరికి గొర్రెలన్నీ మంటల్లో చిక్కుకొని సజీవ దహనమయ్యాయని తెలిపారు. షెడ్డుకు విద్యుత్తు సౌకర్యము కూడా లేదని ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు చేసిన పనిగానే అనుమానంగా ఉందని రోదిస్తూ తెలిపారు. సుమారు 45 లక్షల ఆస్తి నష్టం జరిగిందని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఇన్వర్టర్ సహాయముతో నడుస్తున్న నాలుగు కెమెరాలు, హార్డ్ డిస్క్ కూడా పూర్తిగా దగ్ధమయ్యాయని అన్నారు. 2 సంవత్సరాల క్రితం సుమారు 2 ఎకరాల స్థలాన్ని లీజుకు తీసుకొని గొర్రెల షెడ్డును నిర్మించి తన కుటుంబాన్ని పోషించుకుంటున్నానని, గత సంవత్సరము ఇదే సమయంలో దొంగలు పడి 10 గొర్రెలను ఎత్తుకుపోయినట్లు వారు తెలిపారు. స్థానిక కార్పొరేటర్లు బైరబోయిన ఉమా దామోదర్ యాదవ్, బోగి సువర్ణ సురేష్, ఖిలావరంగల్ తహశీల్దార్ బండి నాగేశ్వర్ రావు, విద్యుత్ శాఖ డిఈ మల్లికార్జున్, జిల్లా పశువైద్య శాఖ ఏహెచ్ఓ డాక్టర్ బాలకృష్ణ, డాక్టర్ ఝాన్సీ, చాంబర్ ఆఫ్ కామర్స్ జాయింట్ సెక్రటరీ సాగర్ల శ్రీనివాస్ ఘటనా స్థలాన్ని సందర్శించి పరిశీలించారు. ఎవరైనా కావాలనే చేశారా? మద్యం మత్తులో ఉండి చేశారా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

